18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
## అనంతపురం శ్రీ సత్యసాయి
బుధవారం | 06 నవంబర్ 2024 | పేజీలు 14

### కష్టకాలంలో సీఎంఆర్‌ఎఫ్ పేద కుటుంబాలకు
# అండగా నిలుస్తోంది

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే పరిటాల సునీత

**అడిగిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు ఉదారంగా సాయం చేస్తున్నారు**

**రాప్తాడు నియోజకవర్గంలో 10మందికి 6.78 లక్షల చెక్కులు పంపిణీ**



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అనారోగ్యంతో బాధపడుతూ పేద కుటుంబాలు లక్షలకు లక్షలు ఖర్చు పెట్టుకుంటున్న సమయంలో సీఎంఆర్‌ఎఫ్ అండగా నిలుస్తోందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రాప్తాడు నియోజకవర్గానికి సంబంధించిన పదిమందికి సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఆమె పంపిణీ చేశారు. వివిధ అనారోగ్య కారణాలతో శస్త్ర చికిత్సలు చేయించుకున్న పదిమంది బాధితులకు సాయం చేయాలని ఎమ్మెల్యే సునీత చంద్రబాబుకు విజ్ఞప్తి చేయగా.. ఆయన వెంటనే స్పందించి నిధులు విడుదల చేశారు. ముఖ్యమంత్రి సహాయనిది నుంచి 10మందికి 6లక్షల 78వేల 632రూపాయలు మెడికల్ రీ ఎంబర్స్మెంట్ మంజూరు చేశారు. అనారోగ్య సమస్యలతో అప్పులు చేసి ఆపరేషన్లు చేయించుకుని ఇబ్బందులు పడుతున్న తరుణంలో ఎమ్మెల్యే

మిగతా 2లో




### రిజిస్ట్రేషన్ శాఖలో..
# స్కానింగ్ స్కామ్!

ఆ పత్రాలు తిరిగి పొందాలంటే మామూళ్లు మామూలే!!

కంప్యూటర్లో పొందుపరచని వివరాలు..

**ఉన్నది, తిన్నది చాలదన్నట్లుగా రిజిస్ట్రేషన్ శాఖలో కొందరు అధికారులు కొత్త దందాకు తెర లేపారని తెలిసింది. నిన్న మొన్నటి వరకు డబల్ రిజిస్ట్రేషన్లు, జీరో ఎయిట్ భూముల రిజిస్ట్రేషన్ , కోర్టు వివాదాల్లో ఉన్న భూములు రిజిస్ట్రేషన్ లాంటి ఎన్నో సంఘటనలు, వాటన్నిం టికి చెక్ పెట్టేలా అవినీతి నిరోధక శాఖ అధికారుల దాడులు మరవక ముందే స్టాంప్ పేపర్ల కుంభకోణం లాంటి తెల్గి స్టాంప్ పేపర్ల కుంభకోణం తరహాలో రిజిస్ట్రేషన్ శాఖలో స్కానింగ్ స్కామ్ వెలుగులోకి వస్తుంది. ఈ స్కామ్ చూడటానికి చాలా చిన్నదిగా కనబడినా దాని తీగ లాగితే కదిలే డొంక ఏ స్థాయిలో ఉంటుందంటే ఎందరికో రూ.కోట్లు తెచ్చిపెట్టి నిజమైన పలువురు భూ యాజమానులను ఆందోళనలోకి పడేసేలా తయారైందని తెలిసింది. ఈ విషయాలపై "నేటి దినపత్రిక సూర్య" బృందం నిశిత పరిశీలన చేయగా స్కానింగ్ స్కామ్‌లో పలు విషయాలు ఇలా వెలుగులోకి వచ్చాయి..**

- అవగాహన లేకపోతే అంతే సంగతులు..
- అంతా తెలిసిన ఆ ఉన్నతాధికారి మౌనం వెనుక ?
- లబోదిబోమంటున్న పలువురు భూ యజమానులు

**అనంతపురం క్రైమ్, మేజర్ న్యూస్ :** అనంతపురం అర్బన్ రిజిస్ట్రేషన్ కార్యాలయ సిబ్బంది తెలివి మీరి మరి విధులు వెలగబెడుతున్నారట. ఈ స్కానింగ్ స్కాం. వాస్తవానికి డాక్యుమెంట్ మొదటి పేజీ తర్వాత అమ్మిన వారి, కొన్న వారి సమాచారం ఆధారాలతో పాటు సబ్ రిజిస్టర్ సంతకం, చెక్ స్లిప్, అసైన్డ్, డాక్యుమెంట్ నెంబర్ చలానా రిసిప్ట్ అమౌంట్, సాక్షుల సంతకాలు వారి ఫోటోలు ఉంటాయి. అలాగే ఏడుగురు అధికారులకు పైగా డిజిటల్ సిగ్నేచర్స్ ఉండాలి. ఇవన్నీ లేకపోతే ఆ డాక్యుమెంట్కు అసలు విలువే ఉండదు. ఇది జగమెరిగిన సత్యం. అయితే..

03



హంద్రీనీవా మెయిన్ బ్రాంచ్ కెనాల్ ద్వారా
# నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే కందికుంట

### వచ్చే సంవత్సరంలో గాండ్లపెంట మండలానికి నీరు అందిస్తాం

**నియోజకవర్గాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తాం**

**కదిరి, మేజర్ న్యూస్:** ఎన్టీఆర్ హంద్రీనీవా సుజల స్రవంతి మెయిన్ బ్రాంచ్ కెనాల్ ద్వారా మంగళవారం కదిరి రూరల్ మండలంలోని పట్నం వద్ద తలుపుల, నంబులపూలకుంట మండలాలకు ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ నీటిని విడుదల చేశారు. మొదటిగా పూజలు నిర్వహించి ఆపై నీటిని విడుదల చేయడం జరిగింది. తలుపుల, నంబుల పూల కుంట మండలాల వాసులు తాగు, సాగు నీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. గత పాలకుల సైతం ఈ మండలాలకు హంద్రీనీవా నీరు ఇవ్వలేకపోయారని, వచ్చిన వెంటనే తాగు సాగునీటి కష్టాలు తీర్చాలన్న సంకల్పంతో ఇరిగేషన్ శాఖ మంత్రి రామానాయుడు దృష్టికి తీసుకెళ్లి మండలాల వాసులకు మెయిన్ కెనాల్ ద్వారా హంద్రీనీవా జలాలను విడుదల

మిగతా 02



### జెసి ప్రభాకర్ రెడ్డి స్వగృహానికి
# విచ్చేసిన హెూం మినిస్టర్ అనిత..

**సాదర స్వాగతం పలికిన టిడిపి నాయకులు కార్యకర్తలు..**

**అనంతపురం విద్య,మేజర్ న్యూస్ :** అనంతపురం పోలీస్ ట్రైనింగ్ కాలేజ్ లో నిర్వహించిన పాసింగ్ అవుట్ పరేడ్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యేందుకు అనంతపురం నగరానికి విచ్చేసిన హెూమ్ మినిస్టర్ అనిత తాడపత్రి శాసనసభ్యులు జెసి అస్మిత రెడ్డి ఆహ్వానం మేరకు సీనియర్ నాయకులు, తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి స్వగృహానికి

మిగతా 03

### ఘనంగా ప్రొబేషనరీ డీఎస్పీల
# పాసింగ్ అవుట్ పరేడ్

ముఖ్య అతిథులుగా రాష్ట్ర హెూంశాఖామాత్యులు, రాష్ట్ర డిజిపి

అనంతపురంలోని పోలీసు శిక్షణ కళాశాలలో శిక్షణ పూర్తి చేసుకున్న 12 మంది ప్రొబేషనరీ డీఎస్పీ ల పాసింగ్ అవుట్ పరేడ్ మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హెూంశాఖా మాత్యులు వంగలపూడి అనిత, రాష్ట్ర డిజిపి ద్వారకా తిరుమలరావు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రొబేషనరీ డీఎస్పీలకు దిశానిర్దేశం చేశారు.






**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :**

**రాష్ట్ర ప్రజల ప్రాణాల రక్షణకు పోలీసుల బాధ్యత కీలకం : రాష్ట్ర హెూంశాఖ మంత్రి వంగలపూడి అనిత**

ప్రొబేషనరీ డిఎస్పీల పాసింగ్ అవుట్ పెరేడ్ కు ముఖ్య అతిథిగా హాజరైనందుకు నాకు చాలా సంతోషంగా ఉంది. ప్రజల సేవ చేయడం కోసం మిమ్మల్ని పోలీసుశాఖకు పంపిన తల్లిదండ్రులను అభినందిస్తున్నాను. పోలీసుశాఖకు అన్ని సౌకర్యాలు కల్పించే దిశగా రాష్ట్ర ప్రభు త్వం కృషి చేస్తోంది. ప్రస్తుత ప్రభుత్వా నికి అనేక సవాళ్లు ఉన్నాయి. పోలీసు స్టేషన్ల నిర్మాణం, ఆధునీకరణలు చేయాల్సి ఉంది. అంతేకాకుండా పోలీసు వ్యవస్థను పటిష్టం చేయాలి. ప్రతీ జిల్లాలోను సైబర్ స్టేషన్ ఏర్పాటు చేశాం. గంజా యి మత్తులో, రాజకీయ ముసుగులో ఎంతో మంది నేరాలకు ఒడిగడుతు న్నారు. టెక్నాలజీని ఉపయోగించి నేరాల కట్టడి కోసం ఈ ప్రభుత్వం కృషి చేస్తోం ది. బాధ్యతగా వ్యవహరించి పోలీసుశాఖ కు మంచి పేరు తీసుకురావాలని



04

# పేకాట ఆడితే తాటతీస్తాం

### రాయదుర్గం గ్రామీణ సీఐ కే. వెంకటరమణ, ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి హెచ్చరిక




**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్:** రాయదుర్గం నియోజకవర్గ వ్యాప్తంగా పేకాట ఆడితే తాటతీస్తామని రాయదుర్గం గ్రామీణ సీఐ కే. వెంకటరమణ , ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి హెచ్చరిక. హీరేహాళ్ మండల శివారులో మంగళవారం పేకాట ఆడుతున్న 13 మంది వ్యక్తులను పట్టుకుని వారి వద్ద నుండి రూ. 26,100 స్వాధీనం చేసుకుని, నిందితులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి, పేర్కొన్నారు. పేకాట రాయులకు సిఐ.కే వెంకటరమణ కౌన్సిలింగ్ పే హెచ్చరించారు. అటువంటి వారిపై , చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ గంగన్న, పోలీసులు మల్లికార్జున, నగేష్, కృష్ణారెడ్డి, మోహన్ కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి ఎన్నారై విరాళం

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** కరణం ఎంఎల్ఎన్ ప్రసాద్ జ్ఞాప కార్థం అమెరికాలో ఉంటున్న వారి కుమారుడు హరిత్ అనంత పురం ప్రభుత్వ ఆసుపత్రి విభాగం క్యాజువాలిటీకి 22 వేల రూపాయల విలువ గల 2 వీల్ చైర్స్. 2 ఫుడ్ టేబుల్స్ ఇవ్వడం జరిగింది. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి డిప్యూటీ ఆర్ఎంఓ డాక్టర్ సునీత కు వాటిని అందించారు. ఈ కార్యక్రమంలో ఆలంబన జనార్ధన్, లలిత ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. వారిని డాక్టర్ సునీత ప్రత్యేకంగా అభినందించారు. ఆసుపత్రి అభివృద్ధికి దాతల సహకారం ఎంతో అవసరం అని తెలిపారు.

## హంద్రీనీవా మెయిన్ బ్రాంచ్ కెనాల్ ద్వారా నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే కందికుంట

▸▸ మొదటి పేజీ తరువాయి

చేయడం జరిగిందని తెలిపారు. ఇంకా అరకొరగా పనులు చేయాల్సిందని టెండర్లు పిలిచి పనులు సైతం పూర్తి చేస్తామన్నారు. నియోజకవర్గంలో అన్ని మండలాలకు తాగు సాగు నీరు అందిస్తున్నామని, ఒక గాండ్లపెంట మండలానికి హంద్రీనీవా జలాలు అందించలేకపోతున్నామని వచ్చే ఏడాది ఆ మండలానికి హంద్రీనీవా జలాలు తరలించి చెరువులు నింపుతామని ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని ప్రజల అదృష్టం మేరకే పని చేస్తుందని వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతులు సుభిక్షంగా ఉండాలన్నదే ఆశయమని, అందుకే అనంత పురం జిల్లాలో కరువు నివారణకు హంద్రీనీవా ద్వారా నివారణ చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. వరుణ దేవుడి చేత కరుణించాడని మనకు సైతం నీటి కొరత లేదన్నారు. ప్రజల కష్టాలను గుర్తించి వారి సంక్షేమానికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. వచ్చే రోజుల్లో నియోజకవర్గంలో పారిశ్రామి కంగా సైతం అభివృద్ధి చేస్తామని తెలియజేశారు. కదిరి నియోజకవర్గం జాతీయ రహదారిపై ఉందని కదిరి–చెన్నై, కదిరి – కృష్ణపట్నం కారిడార్ శాతం అభివృద్ధి చేయడానికి ప్రతిపాదనలు ఉన్నాయని వివరించారు. నియోజకవర్గంలో చర్లపల్లి రిజర్వాయర్ కు నీటిని నింపడం, చెరువులకు నీటిని నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తామని తెలిపారు. నీటిని విడుదల చేయడానికి కృషి చేసిన మంత్రులకు, జిల్లా కలెక్టర్ కు నియోజకవర్గ ప్రజల తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నట్టు ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో హెచ్ ఎన్ ఎస్ ఎస్ అధికారులు, ఇరిగేషన్ అధికారులు, టిడిపి నాయకులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

# అట్రాసిటీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి..

**పుట్టపర్తి మేజర్ న్యూస్:** శ్రీ సత్యసాయి జిల్లాలో ఎస్సీ,ఎస్టీ చట్టం దుర్విని యోగం కాకుండా పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ టిఎస్. చేతన్ సూచించారు. మంగళవారం ఉద యం కలెక్టర్ కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు అయిన జిల్లా స్థాయి విజిలెన్స్, మాని టరింగ్ కమిటీ తొలి సమావేశం జరిగింది. జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, అడిషనల్ ఎస్పీ ఆర్ల శ్రీనివాసులు, పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్, ఆర్డీవోలు, నూతన కమిటీ సభ్యులు వీర నారాయణ, శ్రీనివాసులు, రామాంజినప్ప, ఉమాశంకర్ శ్రీనివాస్ నాయక్ ,గంగులయ్య కృష్ణమూర్తి, జిల్లా సాంఘిక సంక్షేమశాఖ అధికారి శివరంగ ప్రసాద్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి రాము నాయక్, జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ సారయ్య, పట్టు పరిశ్రమల శాఖ అధికారి పద్మమ్మ, డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ నరసయ్య, ఎల్డిఎం రమణ కుమార్ లు పాల్గొన్నారు. జిల్లాలో వివిధ స్థాయిలో పెండింగ్ లో ఉన్న ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను త్వరగా పరిష్కరించాలని, అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఎఫ్ఐఆర్ నమోదు, పరిహారం, కేసు స్థాయి అంశాలలో అలసత్వం ప్రదర్శించవద్దని కలెక్టర్ సూచించారు. నూతనంగా ఏర్పాటైన కమిటీలోని సభ్యులు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, గ్రామస్థాయిలో రెవెన్యూ ,పోలీసుల సమ న్వయ సహకారాలతో చైతన్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.జిల్లాలోని అన్ని సచివాలయాల్లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ హెల్ప్ లైన్ నెంబర్ 14566ను నోటీసులో ప్రదర్శించే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు వీర నారాయణ మాట్లాడుతూ నల్లమడ మండలం ఎర్రవంకపల్లిలో స్మశాన వాటికకు స్థలాన్ని కేటాయించాలని కోరారు. శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ పెడబల్లి తండా లో ప్రభుత్వ భూములను ఆక్రమించుకొని కొందరు వ్యక్తులు తప్పుడు రిజిస్ట్రేషన్లను చేయించారని, అడ్డగోలుగా భవనాలు నిర్మించుకున్నందున వాటిని రద్దుచేయుటకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఉమాశంకర్ మాట్లాడుతూ గోరంట్లలో దళితుల స్మశానానికి అడ్డంకులు ఎదురవుతున్న




నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని రస్తా ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు. రామాంజనప్ప మాట్లాడుతూ పరిగి మండలం బీచుగాని పల్లి లో స్మశాన వాటిక ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. శ్రీనివాసులు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ విద్యార్థులను ప్రోత్సహించే దిశగా స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలను చేపట్టాలని కోరారు. కదిరి మండల పరిధిలోని జౌవుకుల గ్రామంలో ఎస్సీ యువకుడు హత్యకు గురైనందున వారి కుటుంబాన్ని ప్రభుత్వం ద్వారా ఆదుకోవాలని కోరారు. గంగులయ్య , కృష్ణమూర్తి లు మాట్లాడుతూ ఎస్సీలకు స్మశాన వాటికలతో పాటు ఎస్సీ ఎస్టీ వసతి గృహాలలో మౌలిక వసతుల కల్పన, శిధిలావస్థలో ఉన్న భవనాలను గుర్తించి వాటి స్థానంలో ప్రత్యామ్నాయ భవనాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ సభ్యులు నివేదించిన వివరాలపై చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి శివరంగ ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో 2019 నుంచి 2024 వరకు 105 కేసులు ఉన్నాయని, ఇందులో పరిహారం కొరకు రూ.4. 80 కోట్లు మంజూరు కాగా, ఇప్పటివరకు రూ. 75 లక్షల కేటాయింపులు జరిగాయని సమావేశంలో తెలిపారు. ఈ సమావేశంలో పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ , పెనుగొండ ఆనంద్ కుమార్ ధర్మవరం ఆర్డీవో మహేష్, కదిరి ఆర్డిఓ శర్మ, పెనుగొండ డిఎస్పి వెంకటేశ్వర్లు,కదిరి డి.ఎస్.పి శివ నారాయణస్వామి, హిందూపురం డి.ఎస్.పి, కెవి మహేష్, ధర్మవరం రూరల్ సీఐ నాగేంద్ర ప్రసాద్ లు పాల్గొన్నారు.

## కష్టకాలంలో సీఎంఆర్ఎఫ్ పేద కుటుంబాలకు అండగా నిలుస్తోంది

▸▸ మొదటి పేజీ తరువాయి

పరిటాల సునీత దృష్టికి తీసుకొచ్చామన్నారు. ఆమె వెంటనే స్పందించి తమకు డబ్బులు వచ్చేలా చేశారని వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పరి టాల సునీత మాట్లాడుతూ ఆరోగ్యశ్రీతో పాటు ప్రభుత్వ వైద్యశాలల్లో మెరుగైన వైద్యం అందించేందుకు ఈ ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. గత ప్రభు త్వంలో ఆరోగ్యశ్రీకి సక్రమంగా నిధులు విడుదల చేయకపోవడంతో చాలా మంది ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లి అప్పుల పాలయ్యారన్నారు. ఇలాంటి సమ యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఉదారంగా వ్యవహరిస్తూ అడిగిన వెంటనే సాయం అందిస్తున్నారని అన్నారు. పేదలందరికీ అండగా ఉండే ప్రభుత్వం ఇది అని సునీత అన్నారు.... **వివరాలు:** రాప్తాడు మండలం, జన్మభూమి నగర్ కు చెందిన బెస్త శంకర్, 55వేల,8వందల రూపాయలు, గాండ్లపర్తి గ్రామానికి చెందిన గడ్డం రాజశేఖర్, 85వేలు, ఎమ్.బండమీదపల్లి గ్రామానికి చెందిన నల్లక్కగారి కాటమయ్య, 27వేల ఒక వంద రూపాయలు, కనగానపల్లి మండలం, కనగానపల్లి గ్రామానికి చెందిన రామమూర్తి, 88వేల 532 రూపాయలు, పోరాళ్ళ భరత్ కుమార్, 32వేల 437రూపాయలు, అనంత పురం రూరల్ మండలం, విద్యారణ్యనగర్ కు చెందిన మన్నుల శృతి, 94వేల 939రూపాయలు, రుద్రంపేటకు చెందిన ఎమ్.ప్రతాప్, 29వేల 420 రూపా యలు, ఆత్మకూరు మండలం, తలుపూరు గ్రామానికి చెందిన గోసల పెద్దిరెడ్డి, 75వేల 7వందల రూపాయలు, పి.యాలేరు గ్రామానికి చెందిన హరిజన శారద, 1లక్ష, 58వేల, 918రూపాయలు, తలుపూరు గ్రామానికి చెందిన కట్టకింద గోపాల్, 30వేల 786రూపాయలు మంజూరు కావడం జరిగింది.

## దీపం-2 పథకాన్ని సక్రమంగా అమలు చేయాలి

### జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ



**అనంతపురం మేజర్ న్యూస్ :** దీపం-2 పథకాన్ని సక్రమంగా అమలు చేయా లని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో దీపం–2 పథకం అమలుపై డిఎస్ఓ, గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులతో జాయింట్ కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ పౌరసరఫరాల శాఖ గుర్తించిన అర్హులైన లబ్ధిదారులందరికీ (3) సంవత్సరా నికి ఉచితంగా గ్యాస్ సిలిండర్లు పారదర్శకంగా అందజేయాలన్నారు. రాష్ట్రంలో యాక్టివ్ ఎల్పిజి కనెక్షన్, ఆధార్ నంబర్, బియ్యం కార్డు, ఎల్పిజి కనెక్షన్ యొక్క ధ్రువీకరణ, బియ్యం కార్డ్ , ఆధార్ ఇతర డిపార్ట్మెంట్ డేటాబేస్తో సరిపోలిన డేటా ఉండాలన్నారు. మొదటి సిలిండర్ కోసం, లబ్ధిదారులు 31.10.2024 నుండి బుకింగ్ ప్రారంభించాలని, మార్చి, 2025 వరకు రాష్ట్ర సబ్సిడీ కింద మొదటి ఉచిత ఎల్పిజి సిలిండర్ను (అంటే 5 నెలల కాలంలో) పొందాలన్నారు. డెలివరి బాయ్స్ డెలివరీ చార్జీలు వసూలు చేస్తే ఏజెన్సీ ల మీద కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**ఎల్ పీజీ పంపిణీదారులకు సూచనలు:** డెలివరీ బాయ్లు ఆయిల్ కంపెనీల ద్వారా అందించబడిన వినియోగదారుల మొబైల్ యాప్, బయోమెట్రిక్, ఫోటోగ్రాఫ్లు, వినియోగదారుల ఇతర వివరాలను తీసుకొని రీఫిల్ మొత్తం డెలివరీ చేస్తారు. చమురు కంపెనీలు అందించే ఐ ఆర్ లాగిన్ లో వినియోగదారుల మొబైల్ నంబర్లను పంపిణీదారులు అప్డేట్ చేస్తారు. నిష్క్రియ వినియోగదారులు తమ కనెక్షన్ల యాక్టివేషన్ కోసం డిస్ట్రిబ్యూటర్ వద్దకు వచ్చినట్లయితే, డిస్ట్రిబ్యూటర్ ప్రక్రియను అనుసరించి ఎల్పిజి కనెక్షన్ని సక్రియం చేయాలన్నారు. దీపం–2 పథకం కింద సిలిండర్లు ఒక కుటుంబానికి ఒక వినియోగదారుకు మాత్రమే అర్హులని, వినియోగదారులకు తెలియజేయాలని ఎల్పిజి పంపిణీదారులకు సూచించబడిందన్నారు. ఒకే ఇంట్లో బహుళ కనెక్షన్లను కలిగి ఉన్న కుటుంబానికి, ఒకే ఒక కనెక్షన్కు పథకం వర్తించబడుతుందన్నారు. వినియోగదారులు తమ మొదటి సిలిండర్ను దీపం–2 కింద మార్చి, 2025 వరకు బుక్ చేసుకునేలా నిబంధన ఇవ్వబడిందనితెలుసుకోవాలన్నారు. అర్హత లేని వినియోగదారుల జాబితా పంపిణీదారులకు కారణాలతో పంపబడుతుంది, అంటే ఆధార్ కార్డ్/రేషన్ కార్డ్/బ్యాంక్ ఖాతా వారి గ్యాస్ కనెక్షన్తో లింక్ చేయబడలేదు, పౌరసరఫరాల కమిషనర్, ఏపీ విజయవాడకు అందిన తర్వాత. పంపిణీదారులు పథకాన్ని విజయవంతంగా అమలు చేయడానికి అవసరమైన అన్ని చర్యలను తీసుకోవాలని తెలిపారు.ఈ సమావేశంలో డిఎస్ఓ వెంకటేశ్వర్లు, గ్యాస్ ఏజెన్సీల నిర్వాహకులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌కు కొత్త భవనాలు మంజూరు చేసి... నిర్మాణ పనులకు నిధులు కేటాయించండి

### రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనితను కోరిన ఎమ్మెల్సీ వై శివరామిరెడ్డి

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** స్థానిక అర్బన్, రూరల్ పోలీస్ స్టేషన్లు శిథిలావస్థకు చేరుకున్నాయని, వాటి స్థానంలో కొత్తవి మంజూరు చేసి వాటికి అవసరమైన నిధులు కేటాయించాలని శాసనమండలి ప్రి విలేజ్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్సీ వై శివరామిరెడ్డి రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత, డైరెక్టర్ జనరల్ ఆ పోలీస్ ద్వారక తిరుమల రావు ను కోరారు. జిల్లా కేంద్రంలోని ప్రొబేషనరీ డీఎస్పీల పాసింగ్ పెరేడ్ కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత, డిజిపి ద్వారక తిరుమల రావు ను ఎమ్మెల్సీ వై. శివరామిరెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. వేరువేరుగా వారిని కలిసిన వై శివరామిరెడ్డి పుష్పగుచ్చం అందించి వారికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఉరవకొండ అర్బన్, రూరల్ పోలీస్ స్టేషన్లో రెండు ఒకే భవనంలో నిర్వహించడం కష్టతరంగా మారిందని గుర్తు చేశారు. పోలీస్ స్టేషన్ కూడా పూర్తి శిథిలావస్థకు చేరిందని, అందులో



కార్యకలాపాలు నిర్వహించడానికి పోలీసు అధికారులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. పోలీసులతోపాటు స్టేషన్ కు వచ్చే బాధితులు ఎన్నో అవస్థలు పడుతున్నారని చెప్పారు. పాత పోలీస్ స్టేషన్ స్థానంలో అర్బన్ తో పాటు రూరల్ పోలీస్ స్టేషన్ లు కొత్తవి విడివిడిగా మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. కొత్త భవనాలను మంజూరు చేసి వాటికి అవసరమైన నిధులు సత్వరమే విడుదల చేయాలని ఎమ్మెల్సీ వై శివరాం రెడ్డి వేరువేరుగా రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత, డిజిపి ద్వారక తిరుమలరావు కోరారు. అందుకు స్పందించిన హోం మంత్రి, రాష్ట్ర డిజిపి స్పందించి, నూతన స్టేషన్ల మంజూరుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్సీ వై .శివరాం రెడ్డి తెలిపారు.

### నేడు శ్రీ చైతన్యలో

# మెగా రక్తదాన శిబిరం..

### విజయవంతం చేయాలని ఏజీఎం సుబ్బారెడ్డి పిలుపు

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్ పర్సన్ ఝాన్సీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం మెగా రక్తదాన శిబిరాన్ని ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు స్థానిక కమ్మ భవన్ సమీపంలోని శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో ఏర్పాటు చేస్తున్నట్టు శ్రీ చైతన్య విద్యాసంస్థల అనంతపురం జోన్ ఏజీఎం సుబ్బారెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా ఏజీఎం సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. రక్తదానం – ప్రాణదానం అని, ప్రస్తుత రోజుల్లో అనుకోని విధంగా రకరకాల ప్రమాదాలు జరుగుతున్నాయని, ఇటువంటి ప్రమాదాలలో చాలామంది ప్రజలు తీవ్ర రక్తస్రావానికి గురవుతున్నారని, అలాంటి వ్యక్తులకు రక్తదానం చేయడం మనందరి బాధ్యతగా తీసుకుని వారికి కావలసిన రక్తాన్ని



అందించడం ద్వారా వారి ప్రాణాలు కాపాడడం వలన వారి కుటుంబంలో సంతోషాన్ని మనం చూడవచ్చని అన్నారు. విద్యార్థులకు కావలసిన విద్యను అందించడంలో శ్రీ చైతన్య మేనేజ్మెంట్ ఎప్పుడు ముందుగా ఉంటుందని అంతేకాకుండా ఇలాంటి సంఘసేవ కార్యక్రమాలలో కూడా శ్రీ చైతన్య మేనేజ్మెంట్ ముందు వరుసలో ఉంటుందని చెప్పడానికి గర్విస్తున్నామని అన్నారు. ఈ బృహత్తర కార్యక్రమంలో పాల్గొన డానికి ఉమ్మడి అనంతపురం జిల్లాలోని శ్రీ చైతన్య విద్యాసంస్థల ఉద్యోగులు ఉత్సాహంతో తరలి వస్తున్నారని, అదేవిధంగా స్థానికంగా ఉన్న మిత్రులు, శ్రేయోభిలాషులు ఈ కార్యక్రమంలో విశేషంగా పాల్గొని అనేకమంది అభాగ్యులకు ప్రాణదాతలు కాగలరని కోరుకుంటు, ఇంతటి బృహత్తర కార్యక్రమాన్ని జయప్రదం ఏజీఎం సుబ్బారెడ్డి కోరారు.

### రిజిస్ట్రేషన్ శాఖలో..

# స్కానింగ్ స్కామ్!

▸▸ మొదటి పేజీ తరువాయి

మాన్యువల్ గా ఇచ్చేప్పుడు ఇవన్నీ ఉంటాయి. కానీ.. ఇక్కడే అసలు తిరకాసు ఉంది. అదే స్కానింగ్ స్కాం. మొదటి పేజీ డాక్యుమెంట్ తో పాటు ఆ తర్వాత పై పేర్కొన్న వివరాలు ఉండాల్సిన వాటిని స్కాన్ చేసి సంబంధిత అధికారులు కంప్యూటర్లో అప్లోడ్ చేయాల్సి ఉంటుంది. అలా కాకుండా కేవలం మొదటి పేజీని మాత్రమే స్కాన్ చేసి, మిగిలిన ఆధారాలతో కూడిన పత్రాలను స్కాన్ చేసి డిజిటలైజేషన్ చెయ్యకుండా కావాలనే వదిలేస్తున్నారు.

**ఉదాహరణకు ఇటీవల ఒకటి**

రూ.కోట్లకు సంబంధించిన ఆస్తి పత్రాలను డిజిటలైజేషన్ చేయలేదట.. భూ హక్కుదారులారా మీ పత్రాలకు భద్రమెంతా..? అనంతపురం రిజిస్ట్రేషన్ కార్యాలయంలో స్కానింగ్ స్కాం అంత ఆషామాషీ విషయం కాదు. దాదాపు రూ. కోట్లకు పైగానే సంబంధించిన ఆస్తి పత్రాలను డిజిటలైజేషన్ చేయలేదన్న ఆరోపణలు వాదనలుగా మారాయి. వాటి వాస్తవాలను అధికారులే చెప్పాలి. హక్కుదారులు మీ పత్రాలు భద్రమో కాదో ఓసారి చూసుకోండి. జాప్యం చేసే కొద్ది జరగాల్సిన నష్టం పెరిగిపోయే ప్రమాదము లేకపోలేదనీ పలువురు ప్రముఖులు ఆందోళన చెందుతున్నారు.

**ఒరిజినల్ పత్రాలు పోగొట్టుకుంటే అంతే సంగతి**

నిజమైన హక్కుదారులు మాన్యువల్‌గా పత్రాలు ఉన్నాయి కదా అని చంకలు గుద్దుకొని ఇంటికి వెళితే తిరిగి అవి పోగొట్టుకున్న తర్వాత చేసేదేమీ లేక నెత్తి నోరు కొట్టుకోవాల్సిందే. చోరీ జరిగినా.. ప్రమాదాలు జరిగి పత్రాలు దెబ్బతిన్నా.. గ్రహచారం బాగోలేక పోగొట్టుకున్నా ఖేల్ ఖతం. తిరిగి వాటిని పొందాలంటే రిజిస్ట్రేషన్ కార్యాలయం చుట్టూ తిరగాల్సిందే. ఇక్కడే ఇలాంటి పత్రాలకు డమ్మీని ఆల్రెడీ సిద్ధం చేసి పెట్టుకున్న థర్డ్ పార్టీ రంగ ప్రవేశం చేస్తుంది. ఆస్తి మార్కెట్ విలువను బట్టి అసలు పత్రాలను ఇచ్చేందుకు అక్రమ వసూళ్లకు పాల్పడుతోందని తెలిసింది. ఇదేమని గట్టిగా అడిగితే.. ఇన్నాళ్లు ఏం చేస్తున్నావని.. పత్రాలు భద్రంగా పెట్టుకోలేని వాడివి మమ్మల్ని ప్రశ్నిస్తా వా..? అంటూ హూంకరిస్తున్నారు. ప్రస్తుతానికి ఇలాంటి వ్యవహారాలు అడపాదడపా చోటు చేసుకుంటున్నా.. రాను రాను డమ్మీ పత్రాలను దగ్గర పెట్టుకున్న థర్డ్ పార్టీకి మాత్రం కోట్లను కురిపించే విధంగా ఈ స్కానింగ్ స్కాం ను డిజైన్ చేయడం వెనక మర్మమిదేనా? రిజిస్ట్రేషన్ శాఖలో జరుగుతున్న అనేక అవినీతి అక్రమాల బాగోతాలను బట్టబయలు చేస్తూ వరుస కథనాలతో పాఠకుల ముందుకు తీసుకొస్తుంది 'మేజర్ న్యూస్'.

**అన్నీ తెలిసిన ఆ ఉన్నతాధికారి మౌనం వెనుక .?**

వర్తమానంతో పాటు భవిష్యత్తు అవినీతి అక్రమ వసూళ్ళకు బాటలు వేస్తున్న స్కానింగ్ స్కాంకు పాల్పడుతున్న వారి భరతం పట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. రిజిస్ట్రేషన్ శాఖ కార్యాలయంలో ఇంత వ్యవహారం జరుగుతుంటే ఉన్నతాధికారులు బాధ్యత వహిస్తారా.. అన్నీ తెలిసిన ఎందరో చెప్పినా ఆ ఉన్నతాధికారి మౌనం వెనుక ఆంతర్యం అవగతం కావడం లేదు. అసలు ఈ స్కామ్‌లో ఎవరు సూత్రధారులు పాత్రధారులు దీనివల్ల ఎవరు కోటీశ్వరులుగా అవతారం ఎత్తారు..?





### నిర్లక్ష్యపు ప్రయాణాలతో

# ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోవద్దు

### - ఆర్టీవో రమేష్ బాబు

**కుందుర్పి, మేజర్ న్యూస్ :** అనేక మంది ప్రజలు నిర్లక్ష్యపు ప్రయాణాలతో ప్రాణాలు కోల్పోతున్నారని కళ్యాణదుర్గం రోడ్డు రవాణా రమేష్ బాబు పేర్కొన్నారు. కుందుర్పిలో మంగళవారం జరిగిన రోడ్డుభద్రత అవగాహన కార్యక్రమంలో ఆయన పేర్కొన్నారు. మండల కేంద్రమైన కుందుర్పిలో స్థానిక ఫాదర్ కళ్యాణ మండపంలో ఆర్డిటి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ మారుతీశ్వరి రామమూర్తి అధ్యక్షతన రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళ్యాణదుర్గం ఆర్టిఓ రమేష్ బాబు, ఆర్డిటి స్వచ్ఛందసంస్థ చైర్మన్ తిప్పేస్వామి, రీజినల్ డైరెక్టర్ సుబ్బారావు, జడ్పిటిసి రాధాస్వామి, ఎంపీపీ కమలా నాగరాజులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ముందుగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి రామాలయం, మార్కెట్, వైయస్సార్ విగ్రహం కూడలి, మీదుగా ప్రధానరహదారుల గుండా నినాదాలు చేస్తూ బ్యాంక్ సర్కిల్ కు చేరుకున్న విద్యార్థులు మానవహారంగా ఏర్పడి మేము అతివేగంగా ప్రయాణించం రోడ్డు భద్రత పాటిస్తామని కళాశాల విద్యార్థులచేత, అధికారులు, ప్రజలచే ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఫెర్రర్ కళ్యాణమండపంలో జరిగిన అవగాహన కార్యక్రమంలో పలువురు వ్యక్తులు మాట్లాడుతూ నేటి కంప్యూటర్ సమాజంలో ప్రజలందరికీ రోడ్డు భద్రతలో భాగంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ను ఇతర వాహనదారులు సీట్ బెల్ట్ ఉపయోగించుకోవాలని తెలిసినప్పటికీ వారినిర్లక్ష్యం కారణంగా ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. మొదటి గంటలో సహాయం అందితే అలాంటివారు ప్రాణాలతో బయటపడే అవకాశం ఎక్కువ ఉంటుందన్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు సహాయం చేస్తే వారికి ఇబ్బంది కలగదని అలాంటి అపోహాలు మాని సహాయం చేయడం అలవర్చుకోవాలన్నారు. తల్లిదండ్రులు మైనర్ వయసు కలిగిన తమ పిల్లలకు ద్విచక్ర వాహనాలు ఇచ్చి వారు అతివేగంతో ప్రయాణం చేయడం వల్ల ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఎక్కువగా ఉందని పిల్లలకు వాహనాలు ఇచ్చే విషయంలో తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించాలన్నారు ప్రతి వాహనం ఎలిమెంట్ సీట్ బెల్ట్ కచ్చితంగా ధరించినప్పుడే ప్రమాదాల నివారణకు అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు భీంరెడ్డి, యంవిఐ శ్వేతబిందు, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కృష్ణమూర్తి, ఎంపీటీసీ ఈరన్న, హెడ్ కానిస్టేబుల్ ఆక్కులన్న ఆర్డిటి ఎటిఎల్ నారాయణస్వామి, ఫాదర్ అలయ కమిటి అధ్యక్షులు వైబి ఓబయ్య, ఉపాధక్షులు, మాజీ జడ్పిటిసి రాజగోపాల్, ఆర్డిటి సిబ్బంది అనేకమంది గ్రామప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

### ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవను కలిసిన మండల టిడిపి నాయకులు

**కూడేరు, మేజర్ న్యూస్ :** కూడేరు మండల టిడిపి నాయకులు మంగళవారం విజయవాడకు వెళ్లి విజయవాడ సచివాలయంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవను మర్యాదపూర్వకంగా కలిశారు. కూడేరు మండల పరిస్థితులను మంత్రికి వివరించారు. కలిసిన వారిలో కుదేరు మండల



సీనియర్ నాయకుడు జయప్రకాష్ గౌడ్, చంద్రశేఖర్ గౌడ్, మధు గౌడ్ పరంధామగౌడ్, నాగభూషణ్ గౌడ్ తదితరులు ఉన్నారు.



## డిజిపిని కలిసిన ఎమ్మెల్యే

**గార్లదిన్నె మేజర్ న్యూస్:** అనంతపురం నగరంలోని పిటిసి గ్రౌండ్లో నిర్వహించిన పాసింగ్ అవుట్ పెరేడ్ కు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి ద్వారకా తిరుమలరావు ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ.

### జెసి ప్రభాకర్ రెడ్డి స్వగృహానికి

## విచ్చేసిన హోం మినిస్టర్ అనిత..

▸▸ మొదటి పేజీ తరువాయి

విచ్చేశారు. ఆమె జెసి వారి ఆతిథ్యాన్ని స్వీకరించి సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారి మధ్య పలు రాజకీయ అంశాలు చర్చకు వచ్చాయి. గత వైసిపి ప్రభుత్వ హయాంలో టిడిపి కార్యకర్తలు జెసి అనుచరులపై పెట్టిన అక్రమ కేసుల గురించి చర్చించారు. అనిత మన చెల్లి అంటూ జేసి ప్రభాకర్ రెడ్డి కార్యకర్తలకు పరిచయం చేశారు.

## కేంద్ర ప్రభుత్వ నిధులతో... అభివృద్ధి పనులను సాకారం చేసుకోవాలి

### ఉరవకొండ ఎంపీడీవో రవి ప్రసాద్



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంతో పాటు మరెన్నో సంక్షేమ పథకాలకు కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తుందని, వాటిని అందిపుచ్చుకొని గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు మనందరం కృషి చేయాలని ఎంపీడీవో రవి ప్రసాద్ తెలిపారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో ఎంపీపీ వెలిగొండ నరసింహులు అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా మండలానికి సంబంధించి అన్ని శాఖల అధికారులు తమ ప్రగతి నివేదికను చదివి వినిపించారు. పట్టణంలో తీవ్రమైన తాగునీటి ఎద్దడి పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని గౌరవ సభ్యులు సూచించారు. ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రైవేట్ పాఠశాలలపై కనీస చర్యలు తీసుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాల్లో సామాజిక ఇంకుడు గుంతలను సద్వినియోగం చేసుకోవాలని ఉపాధి ఏపీవో విమల తెలిపారు. పశువుల పాకులకు అర్హత కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలని పశు వైద్యాధికారిణి డాక్టర్ శ్రీవిద్య చెప్పారు. పట్టణంలోని మాంసపు దుకాణాల్లో కనీస నిబంధనలు పాటించడం లేదని, అక్కడ అపరిశుభ్రత నెలకొనడంతో ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నట్లు పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్ దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా స్థానిక గడియార స్తంభం కూడళ్లలో పశువులు రాకపోకలకు ఇబ్బందులు కలగజేస్తున్నట్లు గుర్తు చేశారు. కాయగూరల అంగళ్ళు, తోపుడుబండ్లతో రహదారి నిత్యం రద్దీని తలపిస్తోందని, మార్కెట్ కు అనుకూలంగా ఉన్న స్థలాన్ని ఏర్పాటు చేసి ప్రజలు ఎదుర్కొంటున్న రహదారి ఇబ్బందులను తొలగించాలని అధికారులకు తెలిపారు. మండల వ్యవసాయ అధికారి శుభకర్ ప్రభుత్వం తీసుకొచ్చిన బీమా వివరాలను సభ్యులకు వివరించారు. ప్రతిపక్ష వైకాపా మండల ప్రాదేశిక సభ్యులు ప్రభుత్వం ఉరవకొండ, విడపనకల్, బెలుగుప్ప, కూడేరు మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని కోరుతూ సంబంధిత వినతి పత్రాన్ని ఎంపీడీవో రవి ప్రసాద్ కు అందజేశారు. ఎంపీడీవో రవి ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ శాశ్వత తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణతో ప్రణాళికలు సిద్ధం చేశారని, వాటి పనులు త్వరలో ప్రారంభించి తాగునీటి సమస్యను పరిష్కరిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఎస్. మహబూబ్ బాషా, వైస్ ఎంపీపీ వై. శ్రీనాథ్ రెడ్డి, జడ్పిటిసి ఏసి పార్వతమ్మ, మాజీ ఎంపీపీ చందా చంద్రమ్మ, ఉరవకొండ సర్పంచ్ మీనుగ లలిత, ఎంపీటీసీలు ఈడిగ ప్రసాద్, ఈశ్వర్, వన్నూరు సాబ్, ఓబయ్య, పలు శాఖల అధికారులు డాక్టర్లు సాహితి, వెంకటేష్ నాయక్, పి వి అనికేత్, హౌసింగ్ ఏఈ అశ్వర్థ, ఏఎస్ఓ రామ్మోహన్, ఆర్డబ్ల్యూఎస్ జె ఈ ఐజయ్య, రోడ్లు భవనాల శాఖ ఏఈ కావ్య, మండల ఇంజనీర్ రవిచంద్ర, పంచాయతీ కార్యదర్శి వశికేరి మహేష్, మండల పరిషత్ పరిపాలన అధికారి రమణ మిగతా శాఖల అధికారులు, గ్రామ సర్పంచులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బండారు శ్రావణి నివాసానికి విచ్చేసిన హెూం మంత్రి

### హెూంమంత్రి కి ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు



**గార్లదిన్నె మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా పర్యటన కు వచ్చిన రాష్ట్ర హెూంశాఖ మంత్రి అనిత ని శింగనమల ఎమ్మెల్యే శ్రావణి శ్రీ మరియు కుటుంబ సభ్యులు అనంతపురం నగరం లోని తమ స్వగృహానికి ఆహ్వానించి, శాలువతో సత్కరించి,పుష్పగుచ్ఛం అందజేశారు. హెూం మంత్రితో పాటు జిల్లా ప్రజాప్రతినిధులు అనంత పురం యం.పి.అంబికా లక్ష్మీ నారాయణ,రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ, మడకశిర ఎమ్మెల్యే యం.యస్. రాజు, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,మాజీమంత్రి పల్లె రఘునాథరెడ్డి ని ఆత్మీయంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో శింగనమల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎన్డీఏ పార్టీల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పిల్లల పండుగ పోటీలలో పాల్గొనండి : గాయకుడు లెనిన్

**కుందుర్పి, మేజర్ న్యూస్ :** బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థుల



లోని సృజనను వెలికితీయడానికి (సమాజ క్రాంతి) ఎస్కె చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నవంబర్ 10న పిల్లల పండుగ పేరుతో మండల స్థాయిలో నిర్వహించే పోటీలలో ఆసక్తి గలిగిన విద్యార్థులు పేరు నమోదు చేసుకోవాలని లెనిన్ బాబు తెలిపారు. ఒక్కటి నుండి 6వ తరగతి జూనియర్స్ విభాగంగా,7నుండి పదవతరగతి వరకు సీనియర్స్ విభాగంగా జరిగే ఈ పోటీల్లో దేశభక్తి, పర్యావరణంపై పాటలు, పద్యాలు, చిత్రలేఖనం, మట్టి బొమ్మల తయారీ, ఉపన్యాసం, కథనుచెప్పడం అంశాలపై పోటీలు కుందుర్పి హైస్కూలో నవంబర్ పదవ తేదీన ఉదయం 10గంటలకు ప్రారంభమవుతాయని, మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు, అన్ని పాఠశాలలో ఆసక్తిగల విద్యార్థులు 79895 93455, 83280 63844 నెంబర్లకు ఫోన్ ద్వారా పేర్లునమోదు చేసుకోవాలన్నారు.

## రామసాగరం విద్యార్థికి స్కౌట్ అండ్ గైడ్స్‌లో గవర్నర్ చేతుల మీదుగా రాజ్య పురస్కార్ ప్రశంసా పత్రం

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రామసాగరం జిల్లా



పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి ధనుష్ కు రాజ్య పురస్కార్ ప్రశంసా పత్రం కు అర్హత సాధించాడు. భారత్ స్కౌట్ అండ్ గైడ్స్ శిక్షణలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రామసాగరం విద్యార్థి జీ. ధనుష్ రాజ్య పురస్కార్ టెస్టింగ్ క్యాంప్ పూలకుంటలో జరిగిన శిక్షణలో ఉత్తీర్ణత సాధించాడు ఈ కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతులమీదుగా ప్రమాణ పత్ర ప్రధానోత్సవానికి ఉమ్మడి జిల్లాల నుండి జి. ధనుష్ ఎంపికయ్యాడు. ఈ నెల 7వ తేదీ విజయవాడలో జరుగు గవర్నర్ కార్యక్రమం లో గవర్నర్ చేతుల మీదుగా రామసాగం విద్యార్థి జీ ధనుష్ రాజ్య పురస్కార్ ప్రశంసా పత్రాన్ని అందుకుంటారని ప్రధానోపాధ్యాయులు మురళీధర్ మూర్తి తెలిపారు. ప్రశంసా పత్రమును అందుకుంటున్న విద్యార్థినిని, విద్యార్థునికి శిక్షణ ఇచ్చిన స్కౌట్ మాస్టర్ ఎం భాస్కర్ ని అధ్యాపకులు, గ్రామ ప్రజల అభినందించారు.

## డీజీపీతో ఎమ్మెల్యే దగ్గుపాటి మర్యాదపూర్వక భేటీ

### అర్బన్ నియోజకవర్గంలో పలు అంశాల గురించి చర్చ

### నూతన డిఎస్పిలకు అభినందనలు తెలియజేసిన ఎమ్మెల్యే దగ్గుపాటి



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ డీజీపీ ద్వారకా తిరుమల రావుతో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. పిటిసి లోని గెస్ట్ హౌస్ లో ఎమ్మెల్యే దగ్గుపాటి కొందరు టిడిపి నాయకులతో డిజిపిని కలిసి సత్కరించారు. అనంతరం ఇరువురు సమావేశమై అర్బన్ నియోజకవర్గానికి సంబంధించిన పలు అంశాల గురించి చర్చించారు. ముఖ్యంగా పోలీస్ స్టేషన్లు, ఇక్కడ జనాభా, అర్బన్ పరిధిలోని నాలుగు పంచాయతీల పరిధిలో ఉన్న అంశాల గురించి కూడా చర్చించారు. అనంతరం ఎమ్మెల్యే దగ్గుపాటి డిఎస్పీల పాసింగ్ ఔట్ పెరేడ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. పలువురు ప్రజాప్రతినిధులతో కలసి పాసింగ్ ఔట్ పరేడ్ ను తిలకించారు. నూతన డిఎస్పిలకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. శాంతిభద్రతల విషయంలో రాజీ లేకుండా పని చేయాలని ఈ సందర్భంగా వారికి సూచించారు. విధి నిర్వహణలో నిజాయితీ పారదర్శకంగా ఉండి.. ఉన్నత శిఖరాలకు వెళ్లాలని ఆయన ఆకాంక్షించారు.

## ఘనంగా ప్రొబేషనరీ డీఎస్పీల పాసింగ్ అవుట్ పరేడ్

▸▸ మొదటి పేజీ తరువాయి

పిలుపునిచ్చారు.

**రాష్ట్ర డిజిపి ద్వారకా తిరుమల రావు ప్రసంగం :**

ప్రొబేషనరీ డీఎస్పీలకు మంగళవారం మరుపు రానిది. పాసింగ్ అవుట్ పరేడ్ అనేది ముఖ్యమైన ఘట్టం. శిక్షణ పూర్తీ చేసుకుని సమాజంలోకి అడుగిడుతున్నారు. కానిస్టేబుల్ నుండీ సి.ఐ ల వరకు మీరు విధులు నిర్వర్తించాల్సి ఉంది. మానవ హక్కులను కాపాడుతూ రాజ్యాంగంలో పొందుపరిచిన చట్టాలకు అనుగుణంగా పని చేయడాన్ని ఎప్పుడు మరువకూడదు. మానసికంగా వేదనకు గురిచేసే సోషల్ మీడియా క్రైం నియంత్రణకు తగు చర్యలు చేపట్టబోతున్నాం. మహిళలు, చిన్నారులు, అణగారిన వర్గాలపై జరుగుతున్న దాడులను అరికట్టడానికి గట్టి చర్యలు తీసుకుంటున్నాము. అంకితభావంతో పారదర్శకంగా విధులు నిర్వర్తించడం ప్రతీ పోలీసుకు ముఖ్యమని డిజీపీ పేర్కొన్నారు.

**అనంతరం..** శిక్షణ సమయంలో ఫైరింగ్, ఇండోర్, అవుట్ డోర్ విభాగాలలో రాణించిన, ప్రతిభ కనపరిచిన, ప్రొబేషనరీ డీఎస్పీలకు రాష్ట్ర హెూంశాఖ



మాత్యుల చేతుల మీదుగా పతకాలు, ట్రోఫీలు అందజేశారు.

ఈ కార్యక్రమంలో అనంతపురం పిటిసి ప్రిన్సిపాల్, ఐజీపి వెంకట్రామిరెడ్డి, రాష్ట్ర పోలీసు శాంతిభద్రతల విభాగం ఐజిపి సి.హెచ్ శ్రీకాంత్, అనంతపురం రేంజ్ డి.ఐ.జి డాక్టర్ షిమోషి, అనంతపురం ఉమ్మడి జిల్లాల ఎస్పీలు పి.జగదీష్, వి.రత్న, అనంతపురం ఎం.పి అంబికా లక్ష్మినారాయణ, ఎమ్మెల్యేలు పరిటాల సునిత, దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, కాలువ శ్రీనివాస్, జె.సి. అస్మిత్ రెడ్డి, బండారు శ్రావణి, ఎమ్మెల్సీ వై శివరామిరెడ్డి, మాజీ మంత్రి పల్లెరఘునాథ్ రెడ్డి, జడ్పీ ఛేర్మన్ గిరిజమ్మ, అనంతపురం నగర మేయర్ వసీం, అదనపు ఎస్పీలు, డీఎస్పీలు, పలువురు సి.ఐ లు, ఎస్సైలు, ఆర్ ఎస్సైలు, ప్రొబేషనరీ డీఎస్పీల కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆగుతున్న 108 వాహనాలు

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆనాడు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 108 పథకాన్ని ప్రారంభించి ఉమ్మడి రాష్ట్ర ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. ఆయన ప్రవేశపెట్టిన ఈ పథకం ఆయన అనంతరం ఇతర రాష్ట్రాలకు కూడా పాకింది. రాష్ట్రం విడిపోయిన తర్వాత కూడా తరువాత అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు వాటిని కొనసాగిస్తూ నిర్ణయం తీసుకున్నాయి. కానీ ఉమ్మడి అనంతపురం జిల్లాలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలో 108 వాహనాలు పూర్తిగా నిలిచిపోయాయని వాటి నిర్వహణ అగమ్య గోచరంగా మారిందని తెలుస్తోంది.




- డీజిల్ లేక దయనీయ పరిస్థితి
- ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఇప్పటికే ఆగిన 30కి పైగా వాహనాలు
- 108 వాహనాల కొనసాగింపు పై సందిగ్ధం
- అగమ్య గోచరంగా వైద్య సేవలు

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :**

ఉమ్మడి అనంతపురం జిల్లాలో ప్రతి మండలానికి ఒకటి చొప్పున 66, 108 వాహనాలు (కొన్ని మండలాలలో రెండు అంతకంటే ఎక్కువ వాహనాలు) 02 నియోనాటల్ వాహనాలు తమ సేవలను అందిస్తున్నాయి. ఆయా ప్రభుత్వాలు వీటిని కొనసాగిస్తూ చర్యలు కూడా తీసుకున్నారు. రాష్ట్రంలో ఇటీవల ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకానికి చరమగీతం పాడే విధంగా చర్యలు తీసుకుంటుందని పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి. వీటిని నిజం చేస్తూ ఉమ్మడి అనంతపురం జిల్లా పరిధిలో శ్రీ సత్యసాయి పుట్టపర్తి జిల్లాలో 33 వాహనాలకు ఇప్పటికే 20 వాహనాలు డీజిల్ లేక ఆగిపోయాయని, అనంతపురం జిల్లాలో 10 నుంచి 15 108 వాహనాలు నిలిచిపోయినట్లు సమాచారం. వీటికి సంబంధించి అనంతపురం నగర పరిధిలో ఉన్న ఐఓసీఎల్ బంకులో డీజిల్ను పట్టిస్తుంటారు. వాహనానికి సంబంధించిన జిపిఎస్ ట్రాకర్ ఆధారంగా వచ్చిన ఓటీపీ చెబితే వాటికి సంబంధించిన నగదు ఆ ఐవోసీఎల్ పెట్రోల్ బంకు చేరుతుంది.

కానీ గత వారం రోజుల నుంచి ఆయా వాహనాలకు సంబంధించిన ఓటీపీలలో ఎలాంటి సమాచారం అందించకుండా నిలుపుదల చేసినట్లు దుమారం రేపింది. అదేవిధంగా అనంతపురం పరిధిలో ఉన్న 108 సిబ్బంది ఇప్పటికే రెండు నుంచి నాలుగు లక్షల వరకు తమ పూచికత్తుపై కొన్ని వాహనాలకు డీజిల్ ఫిల్లింగ్ చేసినట్లు వాటిని తమ పూచికత్తుపై ఆయా పెట్రోల్ బంక్ యజమానులు అందించినట్లు సమాచారం. ఇప్పటికే ఉమ్మడి అనంతపురం జిల్లా పరిధిలో కళ్యాణదుర్గం ఏరియా గుంతకల్ ఏరియాలలో పూర్తిగా వాహనాలు నిలిచిపోయాయని దీంతో ఇతర వాహనాలకు రోగులను షిఫ్ట్ చేసేందుకు వ్యవహారం కొనసాగుతోందని తీవ్రమైన విమర్శలు వినిపిస్తున్నాయి. మరో రోజు గడిస్తే జిల్లాలోని మొత్తం 68 వాహనాలు కూడా పూర్తిగా నిలిచిపోతాయని అంటున్నారు.




### రోగుల పరిస్థితి అగమ్య గోచరం

సకాలంలో 108 రాకపోతే అత్యవసర వైద్య విభాగాలు పూర్తిగా పతనం అవుతాయని నిపుణులు అంటున్నారు. వీటికి సంబంధించి ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. దీనికి సంబంధించి 108 వాహనాలను కొనసాగిస్తారా లేక ఇంతటితో చరమగీతం పాడుతారా అనేది పూర్తిగా అర్థం కాని పరిస్థితి నెలకొంది. దీంతో ఉమ్మడి అనంతపురం జిల్లాలో వైద్య సేవలపై ప్రభావం పూర్తిగా పడుతుందని అంటున్నారు. ఎలాంటి ఇబ్బందుల నైనా ఎదుర్కోవాల్సిన పరిస్థితుల్లో ప్రస్తుతం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే 30 కి పైగా వాహనాలు నిలిచిపోయినాయని దీంతో సుదూర ప్రాంతాల నుంచి రోగులను తరలించేందుకు తీవ్ర అవస్థలు పడుతున్నట్లు సిబ్బంది వాపోతున్నారు. కొన్ని పరిస్థితుల్లో వారిని తరలించే పరిస్థితి కూడా లేకపోవడంతో వారిని సందిగ్ధంలోకి నెడుతున్నట్లు తీవ్రమైన విమర్శలు వినిపిస్తున్నాయి.

### ఆరోగ్య మంత్రి జిల్లాలోనే ఇలానా..

రాష్ట్రంలోని ఉమ్మడి అనంతపురం జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి గా ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన మంత్రి వ్యవహరిస్తుండగా ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలోనే ఇలాంటి పరిస్థితి నెలకొంది అని తీవ్రమైన ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. వీటికి సంబంధించి ఎలాంటి నిర్ణయం తీసుకుంటారా అనేది సందిగ్ధంగా మారింది. దీనికి తోడు ముందస్తు సమాచారం అందిస్తే వ్యవహారం మరింత జఠిలం కాకుండా రోగులకు ఉపయోగకరంగా ఉండేది అంటూ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఉమ్మడి అనంతపురం జిల్లాలోనే ఇలా ఉంటే రాష్ట్రంలో ఎలా ఉందో అంటూ తీవ్రమైన విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే అనేక ప్రాంతాలలోని వాహనాలు ఎక్కడికక్కడ స్తబ్దంగా మారిపోయాయని తమ చేతిలో ఏమీ లేదంటూ 108కు సంబంధించిన సిబ్బంది వాపోతున్నారు. దీంతో జిల్లాలో 108 పరిస్థితి అత్యంత దయనీయంగా మారింది.

## సాయి ట్రస్ట్ సేవలను అభినందించిన హోం మంత్రి, డిజిపి





అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అనంతపురంలో డిఎస్పీల పాస్డ్ అవుట్ పెరేడ్ కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనితను ఈరోజు సాయి ట్రస్ట్ తరపున మర్యాదపూర్వకంగా కలుసుకున్నాము. ఆమెకు సాయి ట్రస్ట్ సేవలను వివరించగా అభినందించి తన వంతు సహాయ సహకారాలు తప్పక అందించగలరని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థలు కూడా సేవా కార్యక్రమాలను చేయాలని అంతే కాకుండా ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు కృషి చేయాలని సూచించారు. అదేక్రమంలో డిజిపి ద్వారక తిరుమలరావును మర్యాదపూర్వకంగా కలుసుకుని శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సాయి ట్రస్ట రాఘవేంద్ర నారాయణ రాజు రామ్ కుమార్ పాల్గొన్నారు

## అండర్ 17,14 కబడ్డీ జాతీయ స్థాయికి ఎంపిక





బత్తలపల్లి మేజర్ న్యూస్: మండల పరిధిలోని మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ బాలుర గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎస్‌జి ఎఫ్ అండర్ 17,14 కబడ్డీలో గెలుపొంది జాతీయ స్థాయికి ఎంపికైనట్లు గురుకుల పాఠశాల ప్రధాన ఉపాధ్యా యురాలు మాధవి తెలిపారు. పదవ తరగతి విద్యార్థి విష్ణు ఉమ్మడి అనంత పురం జిల్లా తరఫున జాతీయస్థాయికి అదే విధంగా ఏడవ తరగతి విద్యార్థి కే గౌతమ్ ఉమ్మడి అనంతపురం జిల్లా తరఫున రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. ఎంపికైన వారిని ప్రధానోపాధ్యాయులు దేవరకొండ మాధవి పాఠశాల సిబ్బంది అభినందించారు.

## రైఫిల్ షూటింగ్‌లో సత్తాచాటిన విద్యార్థులకు హోంమంత్రి అనిత ప్రశంసలు



**అనంతపురం మేజర్ న్యూస్ :** రాజమండ్రిలో జరిగినటువంటి 68వ స్కూల్ గేమ్స్ రైఫెల్ షూటింగ్ కాంపిటీషన్ విభాగంలో అనంతపురం విద్యార్థులు వారి ప్రతిభ కనపరిచి ఓవరాల్ ఛాంపియన్షిప్ తెచ్చుకున్న విద్యార్థులను హోం మంత్రి అనిత అభినందించారు. అండర్ 14 గర్ల్స్ పిస్టల్ విభాగం లో ధాత్రి శివాని మరియు ఓపెన్ సైట్ రైఫిల్ బాయ్స్ విభాగంలో తీక్షన్ సాయి3 వ స్థానాలో నిలిచి బ్రాంజ్ మెడల్ సాధించారు. మీరు ఇద్దదరూ డిసెంబర్ 24 భోపాల్ జరగబోయే నేషనల్ కంపిటేషన్ కు ఎంపిక అయినటులు కోచ్ శ్రీకాంత్ తెలిపారు. కాగా విద్యార్థులు ఇరువురిని ఎంపీలు అంంబికా లక్ష్మీనారాయణ, బీ కె.పార్థసారథి, మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, ఎమ్మెల్యే పల్లె సింధూర, శ్రావణి, ఎమ్మెస్ రాజు, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, పరిటాల శ్రీరామ్ ఆలం నరసా నాయుడు, పరువు ప్రముఖులు విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో రైఫిల్ షూటర్ ప్రణవ్, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనుల ఎంపిక కోసం నేడు గ్రామ సభలు

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురము రూరల్ మండలాన్ని తీవ్ర కరువు మండలంగా 2024-25 సంవత్సరానికి ప్రభుత్వం ప్రకటించడంతో గ్రామాల్లో కొత్త ఉపాధి హామీ పనులను ఎంపిక చేయడం కోసం మండల వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయితీల్లో నేడు (బుధవారం)గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో దివాకర్, ఉపాధి హామీ పథకం ఏపీవో చంద్రకళలు మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ గ్రామ సభలకు సర్పంచ్‌లు, ఎంపిటీసీలు, గ్రామ పంచాయితీ కార్యదర్శులు,ఉపాధి హామీ పథకం సిబ్బంది పాల్గొని వ్యవసాయ కూలీలు, మేట్లు, ప్రజలతో సమావేశం నిర్వహించి కొత్త పనులకు ఎంపిక చేయాలని వారు తెలిపారు. సమావేశం ప్రారంభంలో ఇప్పటికే పరిపాలన అనుమతులు మంజూరై జరుగుతున్న పనులను గ్రామ సభల్లో అధికారులు, ఉపాధి హామీ సిబ్బంది చదివి వినిపించాలని ఎంపీడీవో తెలియజేశారు.

## హోంమంత్రి, మడకశిర ఎమ్మెల్యేను కలసిన ఏపీ ఎమ్మార్పీఎస్ నేత

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రానికి విచ్చే రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత, మడశికర ఎమ్మెల్యే ఎంఎస్ రాజును మంగళవారం నగరంలోని ఏపీ ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లాల అధ్యక్షులు యు.రమణ మాదిగ పుష్పగుచ్చాలు అందచేసి మర్యాదపూ ర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా యు.రమణ మాట్లాడుతూ దళిత మహిళ అయితన వంగల పూడి అనితకు, రాష్ట్ర హోంశాఖ మంత్రి, ఉద్యమ నాయకుడైన ఎంఎస్‌రాజును ఎమ్మెల్యే టికెట్ ఇచ్చి ముఖ్యమంత్రి చంద్రబాబు మాదిగలకు ఎంతో ప్రాధాన్యత కల్పించారని కొనియాడారు.



## నీటి వినియోగదారుల సంఘం ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలి..

### - ఎన్నికలలో అధికారులు అతి ఉత్సాహం చూపకూడదు - జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్




**పుట్టపర్తి మేజర్ న్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లాలో త్వరలో నీటి వినియోగదారుల సంఘం ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని, ఆ ఎన్నికలలో ఇరిగేషన్ అధికారులు అతి ఉత్సాహం చూపకూడదని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ అధికారులను హెచ్చరించారు. మంగళ వారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా జల వనరుల శాఖ ఆధ్వర్యంలో సాగునీటి సంఘం ఎన్నికల మొదటి విడత శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో డిఆర్ఓ విజయ సారథి, ఈఈ రాధా కృష్ణ, డిఈ గంగాధర్, ఆర్డీవోలు సువర్ణ, ఆనంద్ కుమార్, మహేష్, శర్మ, పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో చిన్న తరహా మధ్యతర ప్రాజెక్టులు, చెరువులు కింద 230 సంఘాల చైర్మన్లు, డైరెక్టర్ల స్థానాలకు ఈ నెల 23న ఎన్నికలు నిర్వహించేందుకు రెవెన్యూ, మైనర్ ఇరిగేషన్ అధికారులు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు.ఎన్నికల సమయంలో గొడవలు తలెత్తకుండా మైనర్ ఇరిగేషన్ అధికారులు జాగ్రత్తగా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. జిల్లాలో సాగు నీటి సంఘాలు 230, మూడు ప్రాజెక్టులలో రైతులు సాగునీటి సంఘాల ఎన్నికలలో ఓటు ద్వారా తమ నిర్ణయాన్ని తెలియజేయునన్నారు. సిఏడిఏ కమిషన్ ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఓటర్ లిస్టులను తప్పులు లేకుండా తయారు చేయాలని, నోడల్ ఆఫీసర్లు జాబితాన్ని సిద్ధం చేయాలని, మైనర్ ఇరిగేషన్ అధికారులు క్షేత్రస్థాయిలో తిరగాలన్నారు ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడానికి కలిసికట్టుగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ లు, మైనర్ ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

## డీజల్ బిల్లుల అవకతవకలపై విచారణ చేపట్టాలి

### - అన్ని వార్డులలో కల్వర్టులను ఏర్పాటు చేయాలి - పారిశుధ్య పనులు చేపట్టాలి

### - మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో కౌన్సిలర్ల డిమాండ్



**కదిరి, మేజర్‌న్యూస్ :** మున్సిపల్ పరిధిలో వాహనాలకు డీజల్ పట్టే విషయంలో అవకతవకలు భారీగా చోటు చేసుకొన్నాయని, అందుకు కారకులైన వ్యక్తిపై విచారణ చేపట్టి, ఆపై అతనిని సస్పెండ్ చేయాలని కౌన్సిలర్ కళ్యాణ్‌కుమార్, కౌన్సిల్ సమావేశంలో కౌన్సిలర్లంతా మూకుమ్మడిగా డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని మున్సిపల్ కౌన్సిల్ హాల్ నందు చైర్మన్ నజీమున్నీసా అధ్యక్షతన మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. అజెండాలో పొందు పరచిన 51 అంశాలలో 39 అంశంపై కౌన్సిలర్ కృపాకర్‌రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. పట్టణ వ్యాప్తంగా మున్సిపల్ స్థలాలు ఎన్ని ఉన్నాయి, అవి ఏమైనా కబ్జాకు గురయ్యాయా? సమాచారం ఇవ్వాలని ఆయన మున్సిపల్ కమిషనర్, చైర్మన్‌ను డిమాండ్ చేశారు. అంశంలోని పనులు ఎక్కడా జరగలేదని, పైపులను కాంట్రాక్టర్ తీసుకెళ్లాడని ఆయన వద్ద నుండి సొమ్మును రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఓడీసీ ఫకృద్దీన్ అనే వ్యక్తి 10 సెంట్లు ఆక్రమించుకొన్నారని, ఆక్రమించుకొన్న స్థలానికి మున్సిపల్ అధికారులు ఎలా ప్లానింగ్ ఇచ్చారని సమావేశంలో కౌన్సిలర్ కృపాకర్‌రెడ్డి ప్రశ్నించారు. కౌన్సిలర్ షబ్బీర్ మాట్లాడుతూ వార్డులలో ఇటీవల కురిసిన వర్షాలకు కల్వర్టులు దెబ్బతిన్నాయని, వాటికి మరమ్మత్తులు చేయాలని, వలిసాబ్ రోడ్డులోని అన్సర్‌బాషా వీదిలో కల్వర్టు దెబ్బతిన్నదని, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే మరమ్మత్తులు చేపట్టాలన్నారు. వార్డులో డ్రైనేజీలు శుభ్రంచేయడంతో దోమలు వ్యాప్తి చెంది ప్రజలు రోగాల బారిన పడుతున్నారని తెలిపారు. కౌన్సిలర్ సీఏ ఇస్మాయిల్ మాట్లాడుతూ తన వార్డు పరిధిలో పారిశుధ్యం పేరుకుపోయిందని, చెత్త పేరుకుపోతోందని, కార్మికులు సరిగా విధులు నిర్వహించడం లేదని ప్రజలు ఇబ్బందులు పడుతున్న ట్లు సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. అలాగే వార్డు పరిధిలో కుక్కల బెడద ఎక్కువగా ఉందని, వాటిని పట్టివేయాలని కమిషనర్‌ను కోరా రు. కౌన్సిలర్ ఫయాజ్ మాట్లాడుతూ పట్టణంలో ఇటీవల కాలంలో సెలార్ల నిర్మాణం ఎక్కువగా జరుగుతోం దని, మున్సిపల్ అనుమతులు లేకుండా నిర్మాణం జరుగుతుంటే మున్సిపల్ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

అలాగే పట్టణంలోని ప్రధాన రోడ్లపై మట్టితో కూడిన దుమ్ము కారణంగా వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని, దుమ్ము, మట్టి లేకుండా రోడ్లను ఊడ్చాలని పలువురు కౌన్సిలర్లు డిమాండ్ చేశారు. సమావేశంలో కౌన్సిలర్లు తీసుకొచ్చిన సమస్యల పరిష్కారం కోసం వెంటనే చర్యలు తీసుకొంటామని కమిషనర్ తెలిపారు. సమావేశంలో వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

## సత్ప్రవర్తన కలిగిన ఖైదీల విడుదలకు చర్యలు తీసుకోవాలి

**-. హోంమంత్రి వంగలపూడి అనితకు సీపీఐ విజ్ఞప్తి**

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** క్షణికావేశంలో చేసిన తప్పులకు ఏళ్ల తరబడి జైళ్లల్లో ఖైధీలుగా శిక్షణ అనుభవిస్తున్నారని, ఇందులో సత్ప్రవర్తన కలిగిన ఖైధీలు ఎంతో మంది తప్పు తెలుసుకుని మనసిక క్షోభకు గురౌతున్నాని, అలాంటి ఖైదీలను వచ్చే జనవరి 26న గణతంత్ర దినోత్సవం రోజు నైనా విడుదల చర్యలు తీసుకోవాలని రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలాపూడి అనితకు సీపీఐ జిల్లా ప్రతినిధి బృందం మంగళవారం నగరంలో వినతిపత్రం అందచేసింది. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి సీ.జాఫర్ మాట్లాడుతూ గతంలో కూడా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పలు పర్యాయాలు సత్ప్రవర్తన కలిగిన వందలాది ఖైదీలకు క్షమాభిక్ష ప్రసాదించి వారికి జీవితాన్ని ఇచ్చారని..ఎన్నో కుటుంబాలు బాగుపడ్డాయని మంత్రికి వారు వివరించారు. త్వరలో గణతంత్ర దినోత్సవానికి కూడా జైళ్లల్లో ఏళ్లు మగ్గిపోతున్న ఖైదీల విడుదల అంశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి పి.నారాయణస్వామి, కార్యదర్శివర్గ సభ్యులు జె.రాజారెడ్డి, సీనియర్ నాయకులు సూర్యనారాయణరెడ్డి, నగర కార్యదర్శి ఎన్.శ్రీరాములు, సహాయ కార్యదర్శులు బి.రమణయ్య, నాయకులు ఏ.మల్లికార్జున పాల్గొన్నారు.



# అన్ని ప్రాంతాలకు సాగునీరు అందించాలన్నదే లక్ష్యం

**-జిల్లాను హార్టికల్చర్ హబ్‌గా మార్చడమే సీఎం చంద్రబాబు లక్ష్యం**
**-రావులచెరువు గ్రామానికి నీటిని విడుదల చేసిన పరిటాల శ్రీరామ్**



**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరం నియోజకవర్గంలో అన్ని ప్రాంతాలకు సాగునీరు అందించాలన్నదే లక్ష్యమని నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ పరిటాలశ్రీరామ్ పేర్కొన్నారు. ధర్మవరం చెరువు పూర్తిస్థాయిలో నిండి మరువ పారుతున్న నేపథ్యంలో ఆయన రావులచెరువు గ్రామానికి నీటిని విడుదల చేశారు. ఏడవ మరువ వద్ద గంగపూజ చేసి తూములు ఎత్తి రావులచెరువుకు నీటిని విడుదలచేశారు. ఈ సందర్భంగా పరిటాలశ్రీరామ్ మాటాల్డుతూ....ప్రస్తుతం రావులచెరువుకు నీటిని విడుదల చేశామని, ఈ మార్గంలో మల్లాకాల్వ, సి.బత బిలపల్లి ప్రాంతాల్లో కూడా భూగర్భజలాలు పెరిగే అవకాశం ఉందని ఆయన అబిప్రాయపడ్డారు. ధర్మవరం చెరువునుండి వీలైనన్ని ఎక్కువ ప్రాంతాలకు సాగు నీరు అందించే విధంగా అధికారులతో చర్చిస్తున్నామన్నారు. గతంలో నిర్జీవంగామారిన సాగునీటి వనరులకు సీఎం చంద్రబాబు సహకారంతో జీవం పోస్తున్నామన్నారు. మరోవైపు జిల్లాని హార్చికల్చర్ హబ్ మార్చాలన్నదే సీఎం లక్ష్యమని గుర్తుచేశారు. 2014-19 సమయంలో పెద్ద ఎత్తున డ్రిప్పుస్ప్రింకర్లు ఇచ్చి రైతులను ప్రోత్సహించారన్నారు. గత ఐదేళ్లలో ఇలాంటి పరిస్థితి ఎక్కడా లేదన్నారు. ఇప్పుడు మరోసారి డ్రిప్పు, స్ప్రింకర్లు సబ్సిడీతో అందిస్తున్నారని రైతులు దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ మేకల రామాంజనేయులు టీడీపీనాయకులు చింతలపల్లిమహేశ్ చౌదరి, లక్ష్మన్న, విజయసారతి చౌదరి, మేకలరామాంజనేయులు, చిన్నూరు విజయ్ చౌదరి, మారుతిరెడ్డి, అమరాసుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన డిఎస్పీలకు శుభాకాంక్షలు తెలిపిన రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత



**అనంతపురం, మేజర్ న్యూస్,** అనంతపురం పిటిసిలో శిక్షణ పొంది డిఎస్పిలుగా వచ్చిన వారికి రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతపురం పిటిసి లో మంగళవారం జరిగిన డిఎస్పి ల పాసింగ్ ఔట్ పరేడ్ కార్యక్రమంలో సహచర శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యులతో కలసి ఆమె పాల్గొన్నారు. నూతన డిఎస్పీలు చేసిన పాసింగ్ ఔట్ పరేడ్ ను ఆమె ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివి.. డిఎస్పీలుగా ఎంతో కఠినమైన శిక్షణ ఉంది ప్రజాసేవలోకి రావడం సంతోషంగా ఉందన్నారు. ఇందులో ఏడు మంది మహిళలు ఉండటం తనకు గర్వంగా ఉందని సునీత అన్నారు. శాంతి భద్రతల విషయంలో రాజీ లేకుండా పనిచేసి ఆంధ్రప్రదేశ్ కు మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా సునీత ఆకాంక్షించారు.

# మా సమస్యలను పరిష్కరించండి..

**-డాక్టర్‌కు వినతి పత్రాన్ని సమర్పించిన 104 సిబ్బంది..**




రామగిరి మేజర్ న్యూస్: మా సమస్యలను పరిష్కరించండి అని 104 సిబ్బంది మంగళవారము డాక్టర్ . పి సరిత కి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ తమకి 3 నెలలు గా వేతనాలు ఇవ్వలేదు అని కుటుంబాలను పోషించటం చాక కష్టం అవుతుంది అని వాపోయారు. 104 సేవలను ప్రభుత్వమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రము ద్వారా కేవలము 50 వేలు రూపాయల ఖర్చు తో నిర్వహించి ప్రజా దనము వృధాకాకుండా చూడాలి అని 2020 తరువాత విధుల్లో చేరిన డ్రైవర్ మరియు డి.ఈ.ఓ కు జి.ఓ 7 ద్వారా వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా అరబిందో యాజమాన్యం అక్రమంగా వసూలు చేసిన పి. యఫ్ తిరిగి చెల్లించాలి అని, 74 మంది సీనియర్ డ్రైవర్లకు స్లాబ్ అమలు చెయ్యాలి అని, డి. యస్సి ద్వారా నియమితులు అయిన సీనియర్ డ్రైవర్ లను కాంట్రాక్టు లో పెట్టాలి అని, ఉద్యోగులకు ఇన్సూరెన్స్ చేయించాలి అని ,ఉద్యోగులకు యాజ మాన్యం నుండి రావల సిన ఇతర బకాయిలు చెల్లించే విదంగా కూట మి ప్రభుత్వం చర్యలు తీసుకుని ఉద్యోగులకు న్యాయం చెయ్యాలి అని తెలి పారు. ఈ సందర్భంగా డాక్టర్ సరిత పై అధికారుల దృష్టికి మీ సమస్యలను తీసుకెళ్తానని హామీ ఇచ్చినట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో 104 సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు మోహన్ బాబు, డ్రైవర్ లు కె.బాబా బుడెన్ డి.ఇ.ఓ అక్కులప్ప పాల్గొన్నారు.

# పాండురంగస్వామి ఆలయ పునర్నిర్మాణానికి రూ.10 లక్షలు విరాళం



**ధర్మవరం మేజర్ న్యూస్:** పట్టణంలోని పి ఆర్ టి సర్కిల్ లో గల శ్రీ పాండురంగ స్వామి దేవాలయంలో నూతన నిర్మాణ కట్టడాలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. దేవాలయ పునర్నిర్మాణం కోసం ఎండోమెంట్ రూ. కోటి రూపాయలు విడుదల చేయగా పాండురంగ స్వామి దేవాలయం నుంచి 25 లక్షలు కేటాయిం చింది. ఈ ఆలయాన్ని మరింత అభివృద్ధి చేయడంలో భాగంగా పట్టణ ప్రముఖులు ముందుకు వచ్చి దేవాలయాన్ని సర్వాంగ సుందరంగా తయారు చేయడానికి ముందుకు రావాలని మంత్రి సతీష్ కుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. మంత్రి అభ్యర్థనకు స్పందించిన పట్టణంలోని ప్రముఖ వ్యాపారవేత్త, లయన్స్ క్లబ్ సేవకులు, శ్రీనివాస నగర్ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి సంఘం అధ్యక్షుడు చెన్నం శెట్టి జగదీష్ 10 లక్షల రూపాయల విరాళాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా పాండురంగ స్వామి ఆలయ కమిటీ వారు చెన్నంశెట్టి జగదీష్ ప్రసాద్ కుటుంబానికి గడ్డం సాయినాథ్ తో పాటు పట్టణ వాసులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# విత్తనాభివృద్ధి కార్యాలయాన్ని పరిశీలించిన డైరెక్టర్



**ధర్మవరం మేజర్ న్యూస్:** విత్తనాబివృద్ధి కార్యాలయాన్ని మంగళవారం ఏపీసీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కమతం కాటమయ్య పరిశీలిం చారు. అక్కడ వేరుశెనగ, కంది, జొన్నలు తదితర వాటిని పరిశీలించారు. ఎంతస్టాకు ఉందని, రైతులకు ఇంకా విత్తనం ఎంత అవసరం తదితర వాటిని అక్కడ సిబ్బంది ద్వారా ఆయన అడిగితెలుసుకున్నారు. రైతులకు నాణ్యమైన విత్తన కాయలను అందజేయాలని ఆయన సూచించారు.

# ఘనంగా జరిగిన రైతు క్షేత్ర దినోత్సవం

**- వ్యవసాయ అధికారులు**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఆకుతోటపల్లి ధర్మపురి గ్రామాలలో ఘనంగా రైతు చరిత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించుకున్నట్లు ఏడిఏ,ఎంఏఓ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిసిడి సహకార మిత్ర సంస్థ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని గత నాలుగు నెలల నుండి రైతు పొలంబడుల ద్వారా నేర్చుకున్న అంశాలను పాల్గొన్న రైతులతోనే పంచుకోవడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా రైతు సంఘం ద్వారా సమస్త వారు ఇచ్చిన సేంద్రీయ ఎరువులు వివిధ రకాల కపాయాలు బాగా పనిచేసే పెట్టుబడిలో గత సంవత్సరం కన్నా 7000 రూపాయలు ఖర్చు తగ్గించడం అయినదని తెలిపారు. అలాగే దిగుబడి కూడా ఎకరాకు 27బస్తాలు వచ్చినట్లు ఈ పద్ధతులు పాటించిన రైతులు తెలపడం జరిగిందన్నారు. తదుపరి ఏడిఏ ఎంఏఓ లు మాట్లాడుతూ పంటలకు సంబంధించిన సలహాలు సేంద్రీయ వ్యవసాయ ఉత్పత్తులకు మార్కెట్లో ఉన్న గిరాకీ అధిక ధర గురించి వివరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిసిడి సిబ్బంది, ప్రాజెక్టు మేనేజర్ నాగరాజు, టి యల్ రవి, నారాయణస్వామి, ఎఫ్ఓఐఎస్ పాల్గొనడంతో పాటు రాబోవు రబీ సీజన్లు లో సేంద్రియ వ్యవసాయం కూడా చేస్తున్నట్టు ఉత్సాహంగా ఉన్న రైతులకు ముందుగా రావాలని వారు తెలియజేశారు

# వ్యక్తిపై అత్యాచారయత్నం కేసు నమోదు

**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మండ్లి గ్రామంలో ఓ మహిళపై వ్యక్తి అత్యాచార యత్నంకు పాల్పడటంతో కేసు నమోదు చేసినట్లు పెనుకొండ సిఐ రఘువన్, స్థానిక ఎస్సై రమేష్ బాబు పేర్కొన్నారు. వారు అందించిన వివరాల మేరకు మండ్లి గ్రామంలో నివాసముంటున్న ఒంటరి మహిళ ఆమెకు మూగ, చెవుడు ఉన్నాయని కూలి పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తుందని మూడో తేదీ అర్ధరాత్రి సమయంలో అదే గ్రామానికి చెందిన రామాంజనేయులు అనే వ్యక్తి ఇంటిలోకి వెళ్లి చేయిబట్టి లాగి అత్యాచార యత్నంకు చొరబడడంతో ఆమె భయపడి బయటికి రావడం జరిగిందని ఆమె ఇచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

# నేడు నూతన వైసిపి కార్యాలయం ప్రారంభోత్సవం



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** నేడు గోరంట్ల పట్టణంలో చిత్రావతి నది ఒడ్డున అరుణ్ ప్రకాష్ రెడ్డి బిల్డింగ్ నందు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంను మాజీ మంత్రి, శ్రీ సత్యసాయి జిల్లా వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు పెనుకొండ నియోజకవర్గం సమన్వయ కర్త కెవి ఉషశ్రీ చరణ్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించబడునని, ఈ కార్యక్రమానికి పెనుగొండ నియోజ కవర్గం, గోరంట్ల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైసిపి సీనియర్ నాయకుడు పాలే జయరాం నాయక్ కోరారు.

# గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం





**రొద్దం, మేజర్ న్యూస్ :** మండలంలోని నరనాగేపల్లి, జక్కలచెరువు గ్రామాలలో వ్యవసాయ అధికారులు పొలం పిలుస్తోంది కార్యక్రమంను సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ (జిల్లా వనరుల కేంద్రం) శ్రీ సనావుల్లా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు సాగు చేసే పంటలైన కంది, మొక్కజొన్న, వరి తదితర పంటలకు మేలైన సాగు పద్ధతులను మరియు చీడపీడల నివారణల గురించి రైతులకు తెలిపారు. మొక్కజొన్న మరియు కంది పొలాలను సందర్శించి తగు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగినది. ప్రకృతి వ్యవసాయం సిబ్బంది ద్రవ జీవామృతం చేసే ప్రక్రియ మరియు వాటి వలన కలిగే ఉపయోగాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి యం.నివేదిత, వ్యవసాయ విస్తరణ అధికారి లక్ష్మి నారాయణ, రైతు సేవ కేంద్రం సిబ్బంది, యన్.రఘునాథ్ గౌడ్, వెటర్నరీ అసిస్టెంట్ శ్రీమతి మాధవి, ప్రకృతి వ్యవసాయం సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## నేత్రదానం చేసిన వృద్ధుడు



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేరిన గుంతకల్లు నియోజకవర్గం లోని పామిడి మండలం జి కొట్టాల గ్రామానికి చెందిన ముత్యాలు అనే వృద్ధుడు నేత్రదానం చేసి మానవత్వం చాటుకున్నారు. అనారోగ్య కారణాలతో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చేరిన అతను చికిత్స పొందుతూ మంగళవారం మధ్యాహ్నం మృతి చెందాడు. దీంతో వారి కుటుంబ సభ్యులు అతని నేత్రాలను ప్రసాద్ ఐ ల్యాబ్ కు దానం చేసి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆప్తమాలజీ టెక్నీషియన్ శ్రీకాంత్ వాటిని ప్రసాద్ ఐ కేర్ ల్యాబ్ కు పంపుతున్నట్లు వెల్లడించారు. దీని ద్వారా మరో ఇద్దరికి చూపును ప్రసాదించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ నేత్రదానం అవయవదానంపై పూర్తి అవగాహన కలిగి మరొకరికి తోడ్పాటును అందించాలని కోరారు.

## పీర్ల చావిడికి విరాళం అందించిన ఆలూరు సాంబశివారెడ్డి

శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండలం సి. బండమీదపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న పీర్ల చావిడికి రూ.50 వేలును గ్రామస్తులకు అనంతపురం వైస్సార్సీపీ నేత ఆలూరు సాంబ శివారెడ్డి అందజేశారు. పీర్ల చావిడికి రూ.50 వేలు అందజేయడంతో గ్రామస్తులు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు.



## 20వ వార్డులో టిడిపి సభ్యత్వ నమోదు



కదిరి, మేజర్ న్యూస్: ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆదేశాల మేరకు పట్టణంలోని 20వ వార్డులో అవార్డు మాజీ కౌన్సిలర్ సాలంకి హనుమంత రావు తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. వార్డు పరిధిలో మహిళలతో పాటు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున టిడిపి సభ్య త్వాన్ని తీసుకున్నట్లు ఆయన వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పార్టీలోని ప్రతి కార్యకర్తకు భరోసా కల్పించేలా ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు కేవలం వంద రూపాయలతో సభ్యత్వం తీసుకుంటే ఏదైనా ప్రమాదవశాత్తు సంఘటన జరిగితే 5 లక్షల బీమా సౌకర్యం కల్పించడం జరిగిందని కార్యకర్తలకు వివరించారు. అలాగే ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తి కుటుంబానికి తక్షణసాయంగా మట్టి ఖర్చులు నిమిత్తం పదివేలు ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. వార్డు పరిధిలో అత్యధిక సభ్యత్వ నమోదు చేపట్టి ఎమ్మెల్యే వెంకట ప్రసాద్ కు కానుకగా ఇవ్వను న్నట్లు మాజీ కౌన్సిలర్ తెలిపారు. కార్యక్రమం లో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## మలుగూరులో పొలం పిలుస్తోంది కార్యక్రమం



హిందూపురం మేజర్ న్యూస్: రూరల్ మండల పరిధిలోని మలుగూరు రైతు సేవ కేంద్రం నందు వ్యవసాయ, అనుబంధ శాఖల ఆధ్వర్యంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న హిందూపురం సహాయ వ్యవసాయ సంచాలకులు, అల్తాఫ్ అలీ ఖాన్ మాట్లాడుతూ మొక్కజొన్న, కంది, వరి పంటల సాగు విధానం, ఎరువుల యాజమాన్యం గురించి రైతులతో చర్చించడం జరిగింది. అదేవిధంగా మెట్ట భూముల్లో వరి విత్తనాలను వెదజల్లే పద్ధతిలో సాగుచేసిన రైతు తిప్పారెడ్డి పొలాన్ని సందర్శించడం జరిగింది.ఈ రైతు వ్యవసాయ శాఖ అధికారుల సలహాలను, సూచనలను పాటించడం వలన దాదాపు ఎకరానికి 25 క్వింటాళ్ల వరకు దిగుబడి రావడానికి ఆస్కారం ఉన్నదని రైతు తెలియజేశారు. ఇదే విధంగా మిగిలిన రైతులు కూడా ఈ పద్ధతిని పాటించడం వలన దమ్ము చేయడానికి, నారుమడి వేసుకోవడానికి, నాటడానికి అయ్యే ఖర్చును తగ్గించుకోవడంతో పాటు అధిక దిగుబడులు సాధించవచ్చు అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారి మహేష్ నాయక్, మండల వ్యవసాయ అధికారి సురేంద్రనాయక్, రైతు సేవా కేంద్రం సిబ్బంది కృష్ణ యాదవ్, రైతులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం చిత్రపటాలకు పాలాభిషేకం

**తనకల్లు, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయు డు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు మంగళవారం ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆదేశాల మేరకు మండలంలోని కొక్కంటి క్రాస్ నందు నాయి బ్రాహ్మణులు పాలాభిషేకం చేశారు. జిల్లా టిడిపి బీసీ సెల్ ఉపాధ్యక్షుడు సోంపాలెం నాగభూషణం మాట్లాడుతూ ఎన్డిఏ కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే ఏదో ఒకటి చేయాలని ఉద్దేశంతో తిరుపతి దేవస్థానం పనిచేస్తున్ టువంటి నాయి బ్రాహ్మణులకు 25000 జీతాలు పెంచిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందన్నారు. నాయి బ్రాహ్మణులకు ఉచిత కరెంటు, పనిముట్లు కింద సన్నాయి డోలు కుర్చీలు ఇచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీకే చెల్లిందని, అదే విధంగా నాయి బ్రాహ్మణులు తిరుమల తిరుపతి దేవస్థానంలో బోర్డు నెంబర్ సభ్యుడిగా వైద్య శాంతారాంకి ఇచ్చినందుకు ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు కి , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఏళ్ల తరబడి తెలుగుదేశం పార్టీ కోసం నాయి బ్రాహ్మణులు పోరాటాలు చేస్తూ తెలుగు దేశం పార్టీ అంటే నాయి బ్రాహ్మణులు, నాయి బ్రాహ్మణులు



తెలుగుదేశం పార్టీ అనే విధంగా టిడిపికి అండగా ఉన్నటువంటి నాయి బ్రాహ్మణులను గుర్తించినందుకు తెలుగుదేశం పార్టీకి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రమణయ్య, క్లస్టర్ ఇంచార్జ్ పిజి మల్లికార్జున, రజక సంఘం అధ్యక్షుడు మీరాశి వేమ నారాయణ, నాయి బ్రాహ్మణులు, రాము, శీనా, శేఖర్, ఓబులేసు, రమేష్, అంజి, హరి,చంద్ర, మని, వెంకటేష్, నరేష్, వేణుగోపాల్ నాయుడు, కొండారెడ్డి, బూత్ కన్వీనర్లు శంకర్, వెంకట రమణ, సుబ్బయ్య, ఆదినారాయణ, సత్యనారాయణ, రాములప్ప, పాల్గొన్నారు.

## 104 కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వినతి

**నల్లమాడ, మేజర్ న్యూస్ :** 104 సంస్థలో పనిచేస్తున్న కార్మికుల సమస్య లను పరిష్కరించాలని మూడవ రోజు కార్యక్రమంలో పాల్గొని మండలంలో పనిచేసే 104 సంస్థలో పనిచేసే సిబ్బంది రెడ్డిపల్లి పీహెచ్ సి వైద్యాధికారి డాక్టర్ బి గానే నాయక్ కి వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ తమకి మూడు నెలలుగా వేతనాలు అందలేదని, మా కుటుంబాలను ఎలా పోషించు కోవాలని, వేతనాలు మంజూరు చేయని కారణంగా కుటుంబ పోషణ చాలా కష్టం గా మారినట్లు తెలిపారు.. 104 సిబ్బంది రాత్రి అనకా పగలనక ప్రజలకు సేవలు అందించి ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలిచామన్నారు. నిధులు దుర్వినియోగం కాకుండా ప్రభుత్వమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రము ద్వారా కేవలం యాబై వేలు రూపాయల ఖర్చుతో నిర్వహించి ప్రజాధనము వృధా కాకుండా చూడాలి అని, 2020 సంవత్సరం తరువాత విధుల్లో చేరిన డ్రైవర్ మరియు డి.ఈ.ఓ కు జి.ఓ 7 ద్వారా వేతనాలు ఇవ్వాలని అరబిందో యాజ మాన్యం అక్రమంగా వసూలు చేసిన పి. యఫ్ తిరిగి చెల్లించాలని, 74 మంది సీనియర్ డ్రైవ ర్లకు స్లాబ్ అమలు



చేయాలని, ఉద్యోగులకు యాజమాన్యం నుండి రావలసిన ఇతర బకాయిలు చెల్లించే విధంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుని ఉద్యోగులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో 104 సిబ్బంది యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు మోహన్ బాబు, డ్రైవర్లు టీ .నర్సింహులు, పి. బాబు డి.ఇ.ఓ కె.అబ్దుల్, ఆశా కార్యకర్తలు, 104 సంస్థలో పని చేసే సిబ్బంది పాల్గొన్నారు.

## అండర్ 14 జిల్లా స్థాయి కబడ్డీ జట్టుకు టిఎన్ పల్లి పాఠశాల విద్యార్థిని ఎంపిక



నంబులపూలకుంట, మేజర్ న్యూస్: అండర్ 14 జిల్లా స్థాయి కబడ్డీ జట్టుకు మండలంలోని టీఎన్ పల్లి పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు జ్యోతిక ఎంపికైనట్లు ప్రధాన ఉపాధ్యాయులు మురళీకృష్ణ తెలిపారు. సోమవారం అనంతపురంలో జరిగిన జిల్లా స్థాయి కబడ్డీ జట్టుకు ఎంపికైనట్లు వారు ప్రకటించారు. ఈనెల 9 నుంచి 11వ తేదీ వరకు రాష్ట్రస్థాయి పోటీలలో బాపట్లలో జరగనున్న పోటీల్లో విద్యార్థిని పాల్గొంటుండ్నన్నారు. ఎంపికైన విద్యార్థిని జ్యోతికని వ్యాయామ ఉపాధ్యాయురాలు సుహాసిని, ఉపా ధ్యాయ బృందం అభినందించారు.

## 7న సర్వసభ్య సమావేశం

అమడగూరు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ గజ్జల ప్రసాద్ రెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం ఈనెల 7న ( గురువారం) నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో మునెప్ప మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎంపీడీవో మునెప్ప మాట్లాడుతూ మండల వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలలో నెలకొన్న సమస్యలపై సర్వసభ్య సమావేశంలో చర్చించనున్నట్లు ఆయన తెలిపారు. ప్రధానంగా మండలం లో నెలకొన్న సమస్య లైన ప్రధానంగా తాగు నీరు, పారిశుద్ధ్యం, రహదా రులు, తదితర సమస్యలు ప్రభుత్వానికి నివేదిక సమర్పించడానికి మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు, హాజరు కావాలని ఎంపీడీవో సూచించారు.

## కరువు మండలంగా ఎన్పీ కుంట మండలం గుర్తింపు
### - ఎంపీడీవో అంజనప్ప

నంబులపూలకుంట, మేజర్ న్యూస్: నంబుల పూలకుంట మండలంలో నెలకొన్న కరువు పరిస్థితుల కారణంగా మండలాన్ని రాష్ట్ర ప్రభుత్వం కరువు మండలం గా ప్రకటించినట్లు ఎంపీడీవో అంజనప్ప తెలిపారు. జిల్లా కలెక్టర్ టీ. ఎస్.చేతన్ గతంలో నిర్వహించిన మండలంలో వెంటనే చేపట్టాల్సిన తెలియజేశారు అన్నారు. కరువు పరిస్థితులలో ప్రతి గ్రామపంచాయతీలో ప్రజలకు ఏ విధంగా ఆదుకోవాలన్న గ్రామ సభలు ఈనెల ఆరవ తేదీన నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో తెలిపారు. అందుకే అనుగుణంగా అధికారులందరూ ప్రజలకు సహకరించా లని తెలిపారు.

## ఆర్థిక, సాంకేతిక అక్షరాస్యత సదస్సు

డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని దొడగట్ట గ్రామంలో మురడి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఆర్థిక మరియు అక్షరాస్యత సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేనేజర్ శ్రీనివాసులు మాట్లాడుతూ సామాజిక భద్రత పథకాలు గురించి అవగాహన కల్పించడం జరిగింది.ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన 20 రూపాయలు , ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన 436 ప్రతి సంవత్సరం చెల్లించాలి మరియు అటల్ పెన్షన్ యోజన మరియు అగ్రికల్చర్ లోన్ ముద్ర లోన్ డిజిటల్ లావాదేవీలు గురించి సంఘం సభ్యురాలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మురడి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ శ్రీనివాసులు. తిప్పేస్వామి బసవరాజు రాము సంఘం సభ్యురాలు పాల్గొన్నారు.



# పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య రక్షణకు ప్రాధాన్యం..

## - కలెక్టర్ టిఎస్. చేతన్




**పుట్టపర్తి మేజర్ న్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో నిత్యం ప్రజల ఆరోగ్యాలను పరిరక్షించే సేవలలో నిమగ్నమైన పారిశుద్ధ్య కార్మికుల భద్రత సంక్షేమానికి అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ టిఎస్. చేతన్ ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో స్కావెంజర్ పనితీరుపై త్రైమాసిక జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్లు, జిల్లా సాంఘిక సంక్షేమశాఖ అధికారి శివవరంగ ప్రసాద్, కమిటీ సభ్యులు ఈశ్వరయ్య, గంగులప్ప, వెంకటలక్ష్మి నాగలక్ష్మి, ఎల్డిఎం రమణ కుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ సారయ్య, జిల్లా గిరిజన సంక్షేమశాఖ అధికారి మోహన్ రామ్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అపరిశుభ్ర వృత్తులు నిర్వహించే వారికి అవసరమైన మేరకు గ్లౌజులు, మాస్కులు తదితర వాటిని అందించాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లా పంచాయతీ అధికారి, మున్సిపల్ కమిషనర్లు వారికి క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇదివరకే గుర్తించిన పారిశుద్ధ్య కార్మికుల జాబితాను ఉమ్మడి అనంతపురం జిల్లా నుంచి తెప్పించుకొని రీ -.సర్వే చేపట్టాలని మున్సిపల్ కమిషనర్లు, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి, జిల్లా పంచాయతీ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో పుట్టపర్తి, పెనుగొండ, మడకశిర, కదిరి, ధర్మవరం, హిందూపురం కమిషనర్ లు పాల్గొన్నారు.

# రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఇంటికి హోం మంత్రి అనిత

## - తరలివచ్చిన ఎమ్మెల్యేలు, ఎంపీలు, టిడిపి నాయకులు - ఆత్మీయ పలకరింపులు, అల్పాహార విందులు
## - పరిటాల కుటుంబంతో తనకు ఎంతో అనుబంధం ఉందన్న హోం మంత్రి అనిత





**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** పరిటాల కుటుంబంతో తనకు ఎంతో అనుబంధం ఉందని ఆంధ్రప్రదేశ్ హోం మంత్రి అనిత అన్నారు. అనంతపురం నగరంలో డిఎస్పీల పాసింగ్ అవుట్ పరేడ్ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన హోం మంత్రి మంగళవారం ఉదయం ఎమ్మెల్యే పరిటాల సునీత ఇంటికి వెళ్లారు. అరవింద్ నగర్ లోని పరిటాల ఇంటి వద్ద ఎమ్మెల్యే సునీత, ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ హోంమంత్రికి ఘన స్వాగతం పలికారు. పరిటాల కుటుంబ సభ్యులందరినీ హోం మంత్రి ఆప్యాయంగా పలకరించారు. అనంతరం అల్పాహార విందులో పాల్గొన్నారు. ఉమ్మడి జిల్లాకు చెందిన ఎంపీలు పార్థసారథి, అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యేలు కాలువ శ్రీనివాసులు, సింధూర రెడ్డి, దగ్గుబాటి ప్రసాద్, ఎంఎస్ రాజు, బండారు శ్రావణి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఇతర టిడిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. అల్పాహార విందు అనంతరం ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ హోం మంత్రి అనితకు ఘనంగా సత్కారం చేశారు. ఈ సందర్భంగా హోం మంత్రి అనిత మాట్లాడుతూ పరిటాల ఇంటికి రావడం తనకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. పరిటాల రవి కాలం నుంచి ఈ కుటుంబం అంటే తనకు ఎంతో ఇష్టమని ఆమె అన్నారు. తనపై వారు చూపిన ప్రేమాభిమానాలు మరువలేనని అనిత వ్యాఖ్యానించారు. మరోవైపు పరిటాల సునీత మాట్లాడుతూ ఒక మహిళా హోం మంత్రిగా బాగా పనిచేస్తున్నారని... శాంతిభద్రతలు నేరాలు విషయంలో కఠినంగా ముందుకు వెళుతున్నారని అన్నారు. విమర్శలను సైతం తట్టుకొని ఆమె ముందుకెళ్తున్నారని అన్నారు.

# వికలాంగుల పరిస్థితి దయనీయం

## - టోకన్లు 400 చూసింది 90 మందిని మాత్రమే - వికలాంగుల నిరసన - మౌలిక వసతుల కల్పనపై కూడా చిత్తశుద్ధి లేని వ్యవహారం



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో వికలాంగులు మంగళవారం మధ్యాహ్నం నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ప్రత్యేక కౌంటర్ ను ఏర్పాటు చేసిన అధికారులు హాజరైన వికలాంగులకు ఏకంగా 400 మందికి టోకెన్లను అందజేశారు. కానీ వారికి పరీక్షలు మాత్రం 100లోపు చేయడంతో మిగతావారు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఉదయం నుంచి పడిగాపులు కాస్తే కేవలం రెండు గంటల నుంచి నాలుగు గంటల వరకు మాత్రమే చూసి వైద్యులు చేతులు దులుపుకున్నారని వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి అనంతపురం జిల్లా నుంచి ప్రత్యేకమైన సదరం క్యాంప్ నిర్వహిస్తున్నారని తెలుసుకొని సుదూర ప్రాంతాల నుంచి ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చేరుకొని ఉదయం నుంచి సాయంత్రం వరకు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అయితే ఉన్నతాధికారులకు కనీస అవగాహన లేకుండా ఇష్టానుసారంగా టోకెన్లను అందించి పరీక్షలు మాత్రం కేవలం 100 మంది కి మాత్రమే అందించడం ఎంతవరకు సబబు అంటూ వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని కర్ణాటక సరిహద్దు ప్రాంతం నుంచి తాము వచ్చామని అయితే వందలు ఖర్చు పెట్టుకుని ఇక్కడికి వస్తే తమకు వైద్య సేవలు అందించడంలో తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారని వాపోయారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చేరుకున్న తమకు కనీస వసతులు కూడా అందించడం లేదని వారు వాపోయారు. నీరు లేవు ఎలాంటి మౌలిక వసతులు లేకపోవడంతో ఇక్కడికి చేరుకున్నవారు అనేక ఇబ్బందులు పడుతున్నారని వారు వాపోయా రు. ప్రత్యేకమైన క్యాంప్ అని చెప్పి కేవలం రెండు గంటలు సేవలు అందిస్తే ఎలా సరిపోతుందంటూ వారు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు కూడా తమను పట్టించుకోవడం లేదంటూ తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. తమకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. తమతో పాటు తమ సం సహాయకులు తమ పనులను వదులుకొని దూర ప్రాంతం నుంచి వస్తే ఇక్కడ గంటల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొందని వాపోయారు. తమకు మెరుగైన వసతులు కల్పించే ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రత్యేక సదరం క్యాంప్ ను అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కొత్తచెరువు, కళ్యాణదుర్గం,
కంబదూరు, బ్రహ్మసముద్రం, గుంతకల్లు
రూరల్, విడపనకల్లు, వజ్రకరూరు,
అమరాపురం, గుడిబండ,
రాయదుర్గం రూరల్, బొమ్మనహాల్,
గుమ్మగట్ట, నార్పల, పెనుకొండ ఇన్ చార్జ్,
పెనుకొండ టౌన్, పెనుకొండ రూరల్,
చెన్నెకొత్తపల్లి,

# అదానీ సిమెంట్ నాణ్యత ప్రమాణాలపై అవగాహన

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** అదానీ సిమెంట్ కంపెనీ బృందం ఆధ్వర్యంలో కాంట్రాక్టర్లు, డీలర్లను బోయారెడ్డి పల్లిలోని సిమెంట్ ప్లాంటుకు సాంకేతిక పర్యవేక్షణకు మంగళవారం తీసుకెళ్లారు. ఈ సందర్భంగా కంపెనీ బృందం కాంట్రాక్టర్లు సిమెంట్ గురించి సాంకేతిక వివరణ ఇచ్చి, వారికి సర్టిఫికెట్ అందచేశారు. కంపెనీ డీలర్,సేల్స్ ఆఫీసర్ ప్రశాంత్, టెక్నికల్ ఇంజనీర్ ఉమాకాంత్ , టెక్నికల్ ఆఫీసర్ నరేష్లు పాల్గొన్నారు, కంపెనీలో సిమెంట్ ఉత్పత్తి ప్రక్రియలు, సాంకేతికత, నాణ్యతా ప్రమాణాలపై కాంట్రాక్టర్లు, డీలర్లకు అవగాహన కల్పించారు.

సిమెంట్ ఉత్పత్తి యొక్క వివిధ దశల ద్వారా మార్గనిర్దేశం, ముడి పదార్థం వెలికితీత నుండి తుది ఉత్పత్తి వరకు, ఉత్పాదక ప్రక్రియలో ఉపయోగించిన అధునాతన యంత్రాలు,పరికరాలను వారు ప్రత్యక్షంగా చూశారు. ప్లాంటును విజిట్ చేసిన కాంట్రాక్టర్లు హర్షం వ్యక్తం చేశారు. ప్లాంటును విజిట్ చేసినందుకు చాలా ఆనందంగా ఉందని వారు తెలిపారు.



## బాల్యవివాహాలు
# చట్టరీత్యా నేరం



**రొద్దం, మేజర్ న్యూస్ :** మండలోని నారనాగేపల్లి గ్రామంలో స్థానిక జిల్లా పరిషద్ ఉన్నత పాఠశాలలో ఆర్‌డిటి, మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆర్‌డిటి మహిళా విభాగం టీం లీడర్ ఆదినారాయణ అధ్యక్షతన బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెనుకొండ ప్రాజెక్ట్ మహిళా శిశు అభివృద్ధి పథక అధికారిని డాక్టర్ శాంతలక్ష్మి, ఆర్‌డిటి మడకశిర రిజినల్ డైరెక్టర్ మల్లికార్జున మరియు ఎస్ఐ నరేంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిడిపిఓ డాక్టర్ శాంతలక్ష్మి మాట్లాడుతూ బాల్య వివాహాలు లేని మండలముగా రొద్దం మండలాన్ని తయారు చేయడానికి ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలని కోరుతూ అమ్మాయిలు అవకాశాలను అందిపుచ్చుకోవాలని అలాగే ప్రస్తుత సమాజంలో ఎదురైయ్యే సమస్యల పట్ల అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. తల్లిదండ్రులు చిన్న వయసులో వివాహాలు చేయడం వల్ల అమ్మాయిలు మానశిక, శారీరక ఒత్తిడికి గురి కావడం మరియు ప్రసవ సమయంలో తల్లి బిడ్డ ప్రాణాలు కోల్పోతారని అన్నారు. ఆడ పిల్లలకు 18 సంవత్సరాలు మగ పిల్లలకు 21 సంవత్సరాలు నిండిన తరువాత వివాహ ప్రయత్నాలు చేయడం ఉత్తమము అని తెలియజేశారు. అలా కాకుండా బాల్య వివాహం చేయాలని చూస్తే బాల్య వివాహ నిరోధక చట్టం 2006 ప్రకారం బాల్య వివాహం చేసుకున్న, నిర్వహించిన, సహకరించిన మరియు హాజరైన ప్రతి ఒక్కరూ శిక్షార్హులు ఇందుకు గాను రెండు సంవత్సరాలు జైలు శిక్ష లేదా లక్ష రూపాయలు జరిమానా లేదా రెండు విధింప బడుతాయని మరియు లైంగిక నేరాలనుండి బాలలకు రక్షణ చట్టం, 2012 కుడా వర్తిస్తుందని అన్నారు. ఎక్కడైనా బాల్య వివాహాలు చేయాలని ప్రయత్నిస్తుంటే వెంటనే టోల్ ఫ్రీ నంబర్లు 1098 మరియు 100 లకు సమాచారం అందిస్తే తగిన చర్యలు తీసుకుంటారని తెలిపారు. ఆర్‌డిటి మడకశిర రిజినల్ డైరెక్టర్ మల్లికార్జున మాట్లాడుతూ ఆర్‌డిటి సంస్థ ప్రభుత్వ శాఖల సమన్వయంతో బాలల హక్కుల పరిరక్షణ కోసం ముందస్తు చర్యగా లఘు చిత్రాల ద్వారా అవగాహన కార్యక్రమాలు చేస్తున్నామని తెలుపుతూ ప్రభుత్వము మరియు స్వచ్ఛంద సంస్థలు సమిష్టిగా పని చేసినపుడే బాల్య వివాహ వ్యవస్థను రూపు మాపవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి టి మహిళా విభాగం టీం లీడర్ ఆదినారాయణ, ఐసిడిఎస్ సూపర్వైజర్ అనురాధ, ప్రధానోపాధ్యాయులు రామాంజినేయులు, పుణ్యవతి, రాజశేఖర్, మహేష్, శ్రీనివాసులు మహిళా పోలీసు లలిత, అంగనవాడి కార్యకర్తలు మరియు చిన్నారులు పాల్గొన్నారు.

## జిల్లా యుటిఎఫ్ స్వర్ణోత్సవ మహాసభలను జయప్రదం చేయండి

**- యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు జయ చంద్రారెడ్డి**



**రామగిరి మేజర్ న్యూస్:** యుటిఎఫ్ ఆవిర్భవించి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నిర్వహించబోవు జిల్లా మహాసభలు ఈనెల పదవ తేదీ ఆదివారం ఉదయం తొమ్మిది గంటలకు కదిరి పట్టణమునందు జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల యందు జరుగు మహాసభలను విజయవంతం చేయనని జిల్లా అధ్యక్షులు శెట్టిపి జయ చంద్రారెడ్డి స్థానిక రామగిరి మండల యుటిఎఫ్ నాయకులతో కలిసి ఆహ్వాన పత్రాలను ఆవిష్కరించడం జరిగింది. రామగిరి మండలం కుంటిమద్ది ఉన్నత పాఠశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు జయ చంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే పి ఆర్ సి ని అమలు చేయాలని, బకాయి పడ్డ డి ఎ, పీఎఫ్, లను వెంటనే విడుదల చేయాలని అప్లై చేసుకున్న ఈ ఎల్ ఎస్ ను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. రామగిరి మండల నూతన కమిటీ అధ్యక్షులుగా బాలగొండ్ల శివయ్య, ప్రధాన కార్యదర్శిగా %ూ%. వినయ్ కుమార్, రామగిరి మండల గౌరవ అధ్యక్షులుగా ఆర్. గోపాల్ రెడ్డి, ఉపాధ్యక్షురాలుగా బి.పద్మజ, ఉపాధ్యక్షులుగా శివారెడ్డి, కోశాధికారిగా సురేష్, జిల్లా కౌన్సిలర్లుగా సకల చంద్రశేఖర్, ఈ. మల్లేష్, ఎం ఆదినారాయణ, రామకృష్ణారెడ్డి, కమిటీ సభ్యులుగా సి.తులసమ్మ, ప్రసాద్, మల్లికార్జున తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జిల్లా అధ్యక్షులు ప్రకటించారు.

## బాల్యవివాహాల
# నిర్మూలనపై అవగాహన పెంచండి



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఆడపిల్లలకు నిర్ణీత వయస్సు లో పెళ్లిళ్లు చేయాలని, బాల్య వివాహాలు చట్టారీత్యా నేరమన్న విషయాన్ని గ్రామస్థాయిలో ప్రజలకు అవగాహన పెంచాలని వైద్యాధికారి డాక్టర్ పావని, ఆరోగ్య విద్యా బోధకులు ఎస్. ఎండి షఫీ తెలిపారు. మండల పరిధిలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ పావని ఆధ్వర్యంలో మంగళవారం ఆశా డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్. ఎండి షఫీ ఆశా, ఆరోగ్య సిబ్బందికి వైద్య ఆరోగ్య విషయాలపై అవగాహన కల్పించారు. చిన్నతనంలో పిల్లలకు పెళ్లిళ్లు చేయరాదని సూచించారు. బాల్యంలో వివాహాలు చేయడంతో పిల్లలు చదువుకు దూరమై వారి భవిష్యత్తు అంధకారమవుతుందని గుర్తు చేశారు. చిన్నతనంలోనే ఆడపిల్లలు గర్భం దాల్చడంతో వారి ఆరోగ్యం ప్రశ్నార్థకమవుతుందని చెప్పారు. బాల్య వివాహాలు చేసినా, వాటిని ప్రోత్సహించినా అలాంటి వారికి శిక్షతోపాటు జరిమానా ఉంటుందని ప్రజలకు తెలపాలన్నారు. అనంతరం న్యూమోనియా వ్యాధి లక్షణాలు వాటి చికిత్స పట్ల దిశా నిర్దేశం చేశారు. చిన్నారుల్లో శారీరక ఎదుగుదల తీసుకోవలసిన జాగ్రత్తల పట్ల అవగాహన కల్పించారు. . డ్రై డే ఫ్రైడే కార్యక్రమం, దోమల కారణంగా సోకే డెంగ్యూ, మలేరియా విష జ్వరాల పట్ల ప్రజల్లో విస్తృత అవగాహన పెంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్లు శేఖర్, స్వర్ణలత, ఏఎన్ఎం లు పద్మావతి, కోమల, చాముండేశ్వరి, అనూష, హేమలత, సలీమా, లలిత, హెల్త్ అసిస్టెంట్ రఘునాథ్, ముకుందర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వివేకానంద డిగ్రీ విద్యార్థులకు
## ఉచితంగా కెనరా బ్యాంకు ఖాతాలు

**- కరస్పాండెంట్ భాస్కర్ రెడ్డి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణములోని రేగాటిపల్లి రోడ్డు-శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాల విద్యార్థిని విద్యార్థులకు కెనరా బ్యాంకు వారి సహకారంతో ఉచితంగా జీరో బ్యాలెన్స్ ఖాతాలను అందించటం జరిగిందని శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాల కరస్పాండంట్ భాస్కర్ రెడ్డి, డైరెక్టర్ బాలం లక్ష్మీనారాయణ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ హర్ష వర్ధన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దర్శినమల కెనరా బ్యాంకు మేనేజర్ దివ్య సహకారంతో కెనరా ఆస్పైర్ పథకం కింద కళాశాలలోని విద్యార్థులకు ఉచితంగా బ్యాంకు ఖాతా నమోదు చేయటం జరిగిందని వారు తెలిపారు ఈ ఖాతాల ద్వారా ప్రతి విద్యార్థి డబ్బును ఆదా చేసుకోవటమే కాకుండా, ఈ పథకం కింద కెనరా బ్యాంకు వారు విద్యార్థులు ప్రపంచ పోటీ ప్రపంచంలో ప్రస్తుతం ఉన్న అనేక కోర్సులను ఉచితంగా చదువుకోవచ్చునని తెలిపారు.అలాగే భవిష్యత్తులో ఎడ్యుకేషన్ లోన్ తీసుకున్నపుడు రాయితీ ఉంటుందని,అలాగే జీవిత భీమా కూడా విద్యార్థులకు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఏవో అండ్ ఇన్చార్జి రమేష్,అధ్యాపక, బోధ నేతల బృందం, కళాశాల విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ అవకాశం
# కల్పించి నందుకు కలెక్టర్‌కు ధన్యవాదాలు

**- దేవరకొండ ఉమాశంకర్**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** ఎస్‌టి, ఎస్‌సి బిజినెస్ మానిటరింగ్ కమిటీ సభ్యులుగా అవకాశం కల్పించిన జిల్లా కలెక్టర్ టి ఎస్ చేతన్ కి దేవరకొండ ఉమాశంకర్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యాలయం ఆయనను కలసి పుష్పగుంచెం ఇచ్చి ధన్యవాదములు తెలిపారు. అనంతరం అయన మాట్లాడుతూ అప్పగించిన బాధ్యతను మరింత బాధ్యతయుతంగా పూర్తి చేసి యస్‌సి యస్‌టి లకు న్యాయం జరిగేలా పనిచేస్తానని తెలియజేస్తూ మరొకసారి మీకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా గ్రామాలలో ఎస్సీ ఎస్టీ కాలనీలు తండాలలో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ వల్ల కలిగే ఉపయోగం గురించి తెలియపరుస్తూ చట్టాలను అవగాహన కల్పించి వారికి న్యాయం చేకూర్చే విధంగా వ్యవహారిష్టమని అయన పేర్కొన్నారు. అలాగే సివిల్ రైట్స్ ప్రోగ్రాంలో నిర్వహించాలని ఎస్టీ ఎస్సీ వాళ్లకు స్పెషల్ గ్రీవెన్స్ 3నెలలకి, ఒకసారి జరపవలసిందిగా కలెక్టర్ ని దేవరకొండ ఉమాశంకర్ కోరాడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిఎంసి సభ్యులు దేవరకొండ ఉమాశంకర్, శ్రీనివాస్ నాయక్ ఆరుద్ర, శ్రీనివాస్, వీరనారాయణ, గంగులయ్య, రామాంజనేయులు, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

## హోం మంత్రిని కలిసిన
# రామగిరి టిడిపి సీనియర్ నాయకుడు



**రామగిరి మేజర్ న్యూస్:** రాష్ట్ర హోంశాఖ మాత్రులుగా పదవి చేపట్టిన తర్వాత మొదటిసారి అనంతపురం జిల్లాకి విచ్చేసిన సందర్భంగా మంగళవారం రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ గృహం లో హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత ను రామగిరి మండలం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకు డు రామ్మూర్తి నాయుడు మర్యాదపూర్వకంగా కలిసి స్వాగత సుమాంజలు తెలియజేశారు. రాప్తాడు నియోజకవర్గంలోని పలు సమస్యలు గూర్చి హోం శాఖ మంత్రితో చర్చించారు.

## నసనకోట ముత్యాలమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు

**- టిడిపి నాయకులు బాలాజీ, రామ్మూర్తి నాయుడు...**



**రామగిరి మేజర్ న్యూస్:** రామగిరి మండలంలో ప్రఖ్యాతిగాంచిన నసనకోట ముత్యాలమ్మ దేవాలయంలో మంగళవారం ఆత్మకూరు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ సోదరుడు బాలాజీ, రామగిరి మండలం టిడిపి సీనియర్ నాయకుడు రామ్మూర్తి నాయుడు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే ముత్యాలంపల్లి గ్రామంలో బలిజ చిన్న ముత్యాలప్ప దేవర సన్నిధానంలో జరిగిన పూజా, విందు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవాలయ ఈవో వెంకటేష్ వారికి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో టిడిపి ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్ తెలుగు యువత అధ్యక్షుడు ఎల్ శ్రీధర్ నాయుడు, గంగంపల్లి గంగాధర తదితర ముఖ్య నాయకులు హాజరయ్యారు. అలాగే చిన్న ముత్యాలను శాలువాతో ఘనంగా సత్కరించారు.

## ఘనంగా గంగ జాతర



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రెడ్డిచెరువుపల్లి పంచాయతీలోని గుత్తివారిపల్లిలో ఘనంగా గంగ జాతర వేడుకలు నిర్వహించారు. ఉదయం నుంచే మహిళలు భక్తి శ్రద్దలతో సాంప్రదాయ పద్దతిలో జ్యోతులను ఆలంకరించి దేవాలయం వద్దకు ఊరేగింపుగా వచ్చి విశేష పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బూదిలి గ్రామానికి చెందిన హరినాథ్, షన్ముఖం, గోపాల్, అక్కులప్పతో పాటు చుట్టు ప్రక్క గ్రామాలకు చెందిన ప్రజలు పాల్గోన్నారు.

# ఉద్యోగ ఉపాధ్యాయుల పట్ల నిర్లక్ష్యం తగదు : ఏపీజీఈఏ

**– జాయింట్ సెక్రటరీలుగా ఆర్. విజిత, ఎల్. శైలజ ఎన్నిక..!**



**అనంతపురం, మేజర్ న్యూస్ :** ఉద్యోగ ఉపాధ్యాయుల పట్ల నిర్లక్ష్యం తగదని ఆంధ్రప్రదేశ్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం (ఏపీజీఈఏ) ధర్మవరం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు భాస్కర్ రెడ్డి, పాలేల రామాంజనేయులు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ మేరకు వారు మంగళవారం స్థానిక మున్సిపల్ ఉద్యోగుల సంఘం కార్యాలయంలో ధర్మవరం తాలూకా యూనిట్‌లో ఖాళీగా ఉన్న రెండు జాయింట్ సెక్రటరీ స్థానాలకు ఎన్నికలు జరిపారు. ఈ ఎన్నికలలో బత్తలపల్లి తహసీల్దార్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ ఆర్. విజిత, వైద్యురాలు ఎల్. శైలజ ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ.. గత ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన కారణంగా ఉద్యోగ ఉపాధ్యాయుల ఆగ్రహానికి గురి అయిందన్నారు. ఎన్నో ఆశలు ఆకాంక్షలతో నూతన ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారని, అయితే నూతన ప్రభుత్వం వైఖరి ఆశాజనకంగా లేదని వారు ప్రభుత్వాన్ని ఎద్దేవా చేశారు. ప్రతినెల ఒకటో తేదీ జీతాలు జమ చేస్తామన్న మాట నిలుపుకోవడం లేదని, ఉపాధ్యాయులపై పనిభారం, ఒత్తిడి ఏమాత్రం తగ్గలేదని అప్స్ (ఏపిపిఎస్) రద్దు చేస్తామన్న ప్రభుత్వం రోజురోజుకు యాప్ ల సంఖ్య పెంచుతుందని, ఇంకా రకరకాల కారణాలతో ఉపాధ్యాయులపై ఒత్తిడి పెంచుతున్నదని, ఉద్యోగులకు సంబంధించిన ఆర్థిక బకాయిల విషయంలో కూడా ఏమాత్రం పట్టించుకోవడంలేదని, 12వ పిఆర్సి ఊసే లేదని, మధ్యంతర భృతి గురించి ఆలోచన చేయడం లేదని, డిఏ లకు అతి గతి లేకుండా పోయిందన్నారు. వెంటనే ఉద్యోగ ఉపాధ్యాయుల కు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం నూతనంగా ఎన్నికైన సహాయ కార్యదర్శులు ఆర్. విజిత, శైలజలు మాట్లాడుతూ.. సంఘ నియమాలకు అనుగుణంగా ఉద్యోగుల శ్రేయస్సు కోసం కృషి చేస్తామని పేర్కొన్నారు.

# జూనియర్ మెడికోలకు క్రీడా పోటీలు..

**– ముఖ్యఅతిథిగా మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎస్.మాణిక్యరావు**



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ఈనెల 12న "అవిన్య"పేరుతో 2024వ బ్యాచ్ మొదటి సంవత్సరం ఎంబిబిఎస్ మెడికోలకు ఫ్రెషర్స్ డే కార్యక్రమాన్ని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఎదురుగా ఉన్న మెడికల్ కళాశాల క్రీడా ప్రాంగణ సముదాయంలో నిర్వహించదలిచారు. ఈ సందర్భంగా కార్యక్రమాలను ప్రారంభిస్తూ ఈరోజు క్రీడా పోటీలు ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎస్ మాణిక్యరావు పాల్గొని వైద్య విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ... అథ్లెటిక్స్ లో భాగంగా 100 మీటర్ల పరుగు పందెం, షాట్ పుట్, డిస్క్ త్రో, జావలిన్, వాలీబాల్, త్రో బాల్, క్రికెట్, చెస్, షటిల్ బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్, మొదలగు ఆటలు పోటీలను నిర్వహించ తలచామని, వైద్య విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా పాల్గొనడం ద్వారా మానసిక ఉల్లాసం కలుగుతుందని, జయాప జయాలను సమానంగా స్వీకరించే స్థితప్రజ్ఞత కలుగుతుందని, శారీరకంగా దృఢంగా ఉండడానికి వీలు ఉంటుందని అందుకనే ప్రతి ఒక్కరూ కనీసం గంట సేపు అయినా క్రీడలలో పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ లు ఆచార్య డాక్టర్ నవీన్, డాక్టర్ తెలుగు మధుసూదన్,సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ ఆచార్య డాక్టర్ కేఎల్ సుబ్రమణ్యం, అనాటమీ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్ ఉమామహేశ్వరరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఆదిరెడ్డి పరదేశి నాయుడు, ఫిజికల్ డైరెక్టర్ నరసింహనాయక్, 2022, 2024వ బ్యాచ్ వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.



# హోంమంత్రిని మర్యాదపూర్వకంగా కలసిన ఎంహెచ్‌పీఎస్ నాయకులు



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** నగరానికి విచ్చేసిన రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనితను మాదిగల హక్కుల పరిరక్షణ సమితి (ఎంహెచ్‌పీఎస్) రాష్ట్ర ఉపాధ్యక్షులు సాకే రామతీర్థ, జిల్లా అధ్యక్షులు హెచ్.నాగన్నలు మంగళవారం పుష్పగుచ్చాలు అందచేసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీ ప్రజలు, మహిళలు పై దాడులు, వేధింపులు పెరిగిపోతున్నాయని, వీటిని అరికట్టాలని కోరారు. ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి కేసుల్లో బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని మంత్రిని వారు కోరారు.

# హోంశాఖమంత్రికి పవన్ కళ్యాణ్ క్షమాపణ చెప్పాలి

**– బహుజన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మల్లయ్య ఎగ్గిడి**

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తనస్థాయిని మరచి ఒక దళిత రాష్ట్ర హోంశాఖమంత్రిపై చేసిన వ్యాఖ్యలు బాధాకరమని, చేతనైతే కూటమి ప్రభుత్వం నుండి బయటకు వచ్చి ప్రజలు తరపున పోరాడాలని బహుజన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మల్లయ్య ఎగ్గిడి మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఉప ముఖ్యమంత్రి హోదాలో పవన్ కళ్యాణ్ అధికారం ఉందన్న అహంకారంతో దళిత మంత్రిని మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరిస్తున్నామన్నారు. భారత రాజ్యాంగం మీద ఏ మాత్రం గౌరవం ఉన్నా పవన్ కళ్యాణ్ తక్షణఎం తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఎన్నికల ముందు లౌకికవాదం అన్న పవన్ కళ్యాణ్ ఇప్పుడేమో సనాతన ధర్మం అంటూ అటు లౌకిక వాదులను, ఇటు సనాతన ధర్మం అంటూ హిందువులను మభ్యపెడుతున్న పవన్ కళ్యాణ్ ఈ దశాబ్ది ఉసరవెల్లి అవార్డు ప్రకటిస్తే బాగుంటుందని మల్లయ్య ఎగ్గిడి తెలిపారు.

# రజక సంఘం నూతన కమిటీ ఎంపిక

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : నగర రాశి కాలవ దగ్గర రజక సంఘం నూతన కమిటిని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి.లింగమయ్య ఆధ్వర్యంలో మంగళశారం ఎన్నుకున్నారు. సంఘం గౌరవ అధ్యక్షులు వెంకట రాముడు, నాగ రంగయ్య అధ్యక్షులుగా కల్లూరు బాల వెంకటేశు, కార్యదర్శిగా జయప్ప గంగమ్మ గుడి కమిటీ నూతన కమిటీ గౌరవాధ్యక్షులుగా లక్ష్మీనారాయణ సుబ్బరాయుడు గుత్తి లక్ష్మన్న,లను ఎన్నుకున్నారు. ప్రతి ఒక్క రజకులు కోసం పాటుపడతామని రజకులకు సమస్యలు వస్తే తప్పకుండా ఆ సమస్యల్లో పాలుపంచుకుంటామని రజక సంఘం నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సమాఖ్య జిల్లా కార్యదర్శి సివిహరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ పోటిలకు అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థుల ఎంపిక

**– జిల్లా సమన్వయ అధికారి ఏ.ఉదయశ్రీ**

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : ఈనెల 18,19 తేదీలల్లో పల్నాడు జిల్లాలోని ఆర్.కె పురములో జరిగే రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ పోటిలకు ఉమ్మడి అనంతపురము జిల్లాలోని నాలుగు అంబేద్కర్ గురుకుల పాఠశాలలో చదువుతున్న 12 మంది విద్యార్థులు ఎంపికైనట్లు జిల్లా సమన్వయధికారి (డీసీవో) ఏ.ఉదయశ్రీ మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ విద్యార్థులు జిల్లాస్థాయి,జోనల్ స్థాయి సైన్స్ ఫెయిర్‌లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారని ఆమె తెలిపారు. ఇందులో గుత్తి పాఠశాల నుంచి 7వ తరగతి చదువుతున్న యం.భవ్య దీపీకా (సైన్స్), 10వ తరగతి చదువుతున్న యం.తౌలశ్రీ (ఐసిటి),ఉరవకొండ పాఠశాల నుండి 9వ తరగతి చదువుతున్న యం.మాన్యశ్రీ, యం.అమృత లక్ష్మి (హ్యూమానీటిస్),7వ తరగతి చదువుతున్న బి.మైథిలి, బి.శరణ్య,యం.రాగశ్రీ (సోషల్ స్టడీస్),కణేకల్లు పాఠశాల నుండి 9వ తరగతి చదువుతున్న డి.హర్షవర్ధన్,యన్.వినోద్ కుమార్ నాయక్ (మ్యాథమెటిక్స్),8వ తరగతి చదువుతున్న యామ్.మొజేష్, కె.ధనుష్ (హ్యూమానీటిస్),కాళసముద్రం పాఠశాల నుండి 7వ తరగతి చదువుతున్న బి.ఆంజినేయులు నాయక్ (మ్యాథమేటిక్స్) విభాగాలల్లో రాష్ట్ర సెయిన్స్ పోటిల్లో ఆయా సబ్జెక్టుల గైడ్ టీచర్ల ఆధ్వర్యంలో పాల్గొంటారని జిల్లా సమన్వయ అధికారి తెలియజేశారు. రాష్ట్రస్థాయి పోటిలకు హాజరయ్యే విద్యార్థిని,విద్యార్థులకు, గైడ్ చేసే టీచర్లకు ఆమె శుభాకాంక్షలు తెలియజేశారు.

# కార్మికుల సమస్యలపై డిపో మేనేజర్‌తో చర్చించిన జై భీమ్ అసోసియేషన్ సభ్యులు

కదిరి టౌన్, మేజర్ న్యూస్:కదిరి ఆర్టీసీ డిపో ఇంకా నెలకొన్న వివిధ సమస్యలపై మంగళవారం డిపో మేనేజర్ మైనుద్దీన్ కు జై భీమ్ అసోసియే షన్ కమిటీ సభ్యులు వినతి పత్రం అంద జేశారు. త్వరలోనే సమస్యలు పరిష్కరి స్తామని డి ఎం కమిటీ సభ్యులకు హామీ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో అసోసియేషన్ రీజనల్ నాయకులు ఆర్. జి నాయక్, డిపో కార్యదర్శి గంగాద్రి, అధ్యక్షులు గంగరాజు, ఉపాధ్యక్షులు గోవిందప్ప, ఆర్గనైజింగ్ సెక్రటరీ రమణప్ప, జియన్ స్వామి, గంగాద్రి తదితరులు ఉన్నారు.

# యుటిఎఫ్ జిల్లా స్వర్ణోత్సవ మహాసభలను విజయవంతం చేయండి

రొళ్ల మండలం న్యూస్ : రొళ్ళలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో ఫెడరేషన్ అధ్యక్షులు కే భూతన్న ముఖ్యఅతిథిగా హాజరై ఆదివారం కదిరి పట్టణం నందు జరుగు జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక వర్గాలు ఎంతో ఆశతో తెచ్చుకున్న నూతన ప్రభుత్వం ఉద్యోగుల కోరికలను మన్నించి పి ఆర్ సి ని వెంటనే అమలు చేయాలని బకాయి పడ్డ డిఏపిఎఫ్ ఏపీ జి ఎల్ ఐ సి మొత్తాలను వెంటనే విడుదల చేయాలని మరియు విద్యార్థుల ఏపీ ఏ ఏ ఆర్ నంబర్ జనరేట్ లో ఉపాధ్యాయులపై ఒత్తిడి తగ్గించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రొళ్ల మండల యూటీఎఫ్ నాయకులు శ్రీకాంత్ రమేష్ బాబు రవీందర్ రెడ్డి స్వరూప రాణి నాగలక్ష్మి గంగాదేవి పాల్గొన్నారు.



# అమ్మ స్వచ్ఛంద సంస్థ దాతృత్వం

**14 బ్యాక్ రెస్ట్ లను అందించిన అమ్మా స్వచ్ఛంద సంస్థ రమణారెడ్డి**



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి కి అమ్మ స్వచ్ఛంద సంస్థ 14 బ్యాక్ రెస్టులను అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా మంగళవారం మధ్యాహ్నం అమ్మ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు రమణారెడ్డి ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె ఎస్ ఎస్ వెంకటేశ్వరరావు కు వాటిని అందజేశారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో దాతల సహకారం ఎనలేనిదని వారు కొనియాడారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి దాతలు మరింతగా తమ దాతృత్వాన్ని చాటుకోవాలని కోరారు. ఈ సందర్భంగా అమ్మ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు రమణారెడ్డిని వారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఆర్ఎంఓ డాక్టర్ హేమలత తదితరులు పాల్గొన్నారు.

# అనంతలో హోంమినిస్టర్ పర్యటన దృశ్యాలు



# జాతీయ సమైక్యత శిబిరానికి ఎన్ఎస్‌పిఆర్ఆర్ విద్యార్థిని ఎంపిక



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** స్థానిక ఎన్.ఎస్.పి.ఆర్. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో బీకాం ద్వితీయ సంవత్సరం చదువుతున్న సాయి హర్షిత జాతీయ సేవా పథకం ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్ గా ఎస్కే యూనివర్సిటీ వారిచే ఎంపికై ఆంధ్రప్రదేశ్ తరఫున గుజరాత్ రాష్ట్రంలోని హేమచంద్రాచార్య నార్త్ గుజరాత్ యూనివర్సిటీ, పటాన్‌లో జరిగే వారం రోజుల శిబిరానికి ఎంపికవడం పట్ల కళాశాల ప్రిన్సిపల్ డా. యమ్. ప్రగతి కళాశాల సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తూ విజేతను అభినందించారు. ఈ నెల 8 నుండి 14 వరకు వారం రోజుల పాటు గుజరాత్ లో జరిగే సాంస్కృతిక కార్యక్రమాలలో సదరు విద్యార్థిని క్లాసికల్ డాన్స్ లో ప్రదర్శన ఇవ్వనుందని ప్రిన్సిపల్ తెలిపారు. సంవత్సరం పాటు కళాశాల యన్ఎస్ఎస్ విభాగపు ఆధ్వర్యంలో జరిగిన అనేక సేవా కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నందుకు గాను ఎస్కే యూనివర్సిటీ యన్.ఎస్.యస్. విభాగం వారు సదరు విద్యార్థిని ఎంపిక చేసినట్లు ప్రిన్సిపల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ జి. వెంకటేశు లు, ఐక్యూఏసి కోఆర్డినేటర్ డా. శ్రీలక్ష్మి, అధ్యాపకులు శ్రీధర్, భోజప్ప, పార్వతి, సుమంగళి, రవినాయక్, బాలిరెడ్డి, విజయలక్ష్మి, సీనియర్ సహాయకులు నరసింహులు, యన్.యస్.యస్. అధికారి రంగనాయకులు, విద్యార్థిని కుటుంబ సభ్యులు, సహచర విద్యార్థులు పాల్గొని అభినందించారు. అదేవిధంగా పోలీసు శాఖ ఇటీవల నిర్వహించిన జిల్లాస్థాయి వ్యాసరచన, వక్తృత్వపు పోటీలలో రెండింటిలోనూ ప్రథమ స్థానంలో నిలిచిన కళాశాల విద్యార్థినులు మదీహా, సిరివల్లి లను కూడా సిబ్బంది అభినందించారు.

# అక్రమాలను అరికట్టండి - బీఎస్పీ జిల్లా అధ్యక్షులు



**పామిడి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన పామిడిలో ఎలాంటి అనుమతులు లేకుండా లే అవుట్లు వేసి రియల్ ఎస్టేట్ చేస్తూ అమాయక ప్రజలను మోసం చేస్తున్నారని, అలాగే టిప్పర్లతో ఇసుక, ఎర్రమట్టి అక్రమ తరలింపులను అరికట్టాలని బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు గద్దల నాగభూషణం పేర్కొన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మంగళ వారం బీఎస్పీ నాయకులతో కలిసి తహసీల్దార్ శ్రీధరమూర్తికి వినతిపత్రం అంద జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పెన్నానది నుంచి అక్రమంగా టిప్పర్ల ద్వారా ఇసుకను తరలిస్తున్నారన్నారు. అలాగే గ్రామీణ ప్రాంతాల నుంచి ఎర్రమట్టిని తరలిస్తున్నారని ఆరోపించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారుల ఆగడాలు హద్దు మీరిపోయాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు తూర్పింటి ఓబులేసు, మండల అధ్యక్షులు నారాయణ మూర్తి, ఆదినారాయణ, రామాంజనేయులు, రామకృష్ణ పాల్గొన్నారు.

# వైద్య ఆరోగ్య సిబ్బంది గ్రామాల్లో అందుబాటులో ఉండాలి

- ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి
- ఏపీ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల కోదండరామిరెడ్డి



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** వైద్య ఆరోగ్య సిబ్బంది నియోజకవర్గంలోని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అందుబాటులో ఉండి గ్రామస్థాయిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఏపీ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు, ఉరవకొండ డివిజన్ మలేరియా సబ్ యూనిట్ అధికారి బత్తుల కోదండము రామిరెడ్డి తెలిపారు. మంగళవారం మలేరి యా సబ్ యూనిట్ అధికారి బత్తుల కోదండ రామిరెడ్డి విలేకరులతో మాట్లాడారు. నియోజకవర్గంలోని ఉరవకొండ, వజ్రకరూరు, విడపనకల్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పని చేస్తున్న సిబ్బంది డిప్యూటేషన్ పేరుతో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయానికి పరిమితం కావడంతో గ్రామాల్లో వైద్య సేవలు పడకేసినట్లు గుర్తు చేశారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ప్రధాన కార్యాలయంలో పనిచేస్తున్న వారి వివరాలను రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి ఎం.టి కృష్ణ బాబు దృష్టికి తీసుకెళ్లి డిప్యూటేషన్ రద్దుకు డిమాండ్ చేసినట్లు ఆయన తెలిపారు. జిల్లా వ్యాప్తంగా దాదాపు 50 మందిని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ప్రధాన కార్యాలయం నుంచి వారి సొంత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు పంపి గ్రామాల్లో వారి సేవలు వినియోగించి అక్కడ ఆరోగ్య సేవలు మెరుగుపరచాలని కోరగా రాష్ట్ర ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి విచారణకు ఆదేశించి చర్యలు చేపట్టారని కోదండరామిరెడ్డి చెప్పారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఈ భ్రమరాంబిక దేవి జిల్లా ఆరోగ్యశాఖ కార్యాలయానికి పరిమితమైన ఉరవకొండ, వజ్రకరూర్, విడపనకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బంది డిప్యూటేషన్ రద్దుచేసి నట్లు తెలిపారు. వారిని సొంత స్థానాలకు పంపి, గ్రామస్థాయిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఈ భ్రమరాంబికా దేవి ఆదేశాలు జారీ చేసినట్లు ఏపీ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బత్తుల కోదండరామిరెడ్డి తెలిపారు.

# మంత్రి సవితమ్మను కలిసిన పంచాయతీ రాజ్ ఛాంబర్ సభ్యులు



శింగనమల,మేజర్ న్యూస్ : రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర సమావేశానికి విజయవాడకు రైలులో వెళు తుండగా యర్రగుంట్ల రైల్వే జంక్షన్ లో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ,ఎమ్మెల్సీ రాంభూపాల్ రెడ్డిని ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ సభ్యులు వీరేష్,దేగల కృష్ణమూర్తి, ఇస్మాయిల్, యంగమ నాయుడు గౌరవప్రదంగా కలవడం జరిగింది.

# డీజీపీని మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్పీ



పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ : మంగళవారం అనంతపురంలోని పీటీసీ లో జరిగిన డీఎస్పీల పాసింగ్ అవుట్ పరేడ్ కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర డీజీపీ ద్వారక తిరుమలరావు ఐపీఎస్‌ను శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ వి రత్న ఐపీఎస్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

# ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో గుర్తుతెలియని వ్యక్తి మృతి



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో గుర్తు తెలయని వ్యక్తి మంగళవారం ఉదయం మృతి చెందాడు. తీవ్రమైన గుండె నొప్పితో బాధపడుతూ ఉదయం మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈనెల మూడవ తేదీన ఉదయం పదకొండు గంటల 20 నిమిషాలకు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చేరారని తెలిపారు. ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో ని ఎంఎం 5 వార్డులో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. దీంతో మృతదేహాన్ని మార్చురీ గదిలో భద్రపరిచినట్లు తెలిపారు. వారి కుటుంబ సభ్యులు సంబంధికులు తగిన ఆధారాలతో వస్తే మృతదేహాన్ని అప్పగిస్తామని తెలిపారు. సంఘటనకు సంబంధించి టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# కార్యకర్తల సంక్షేమమే టీడీపీ ధ్యేయం

- తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి బొల్లు శ్రీనివాసరెడ్డి



పామిడి, మేజర్ న్యూస్ : కార్యకర్తల సంక్షేమమే తెలుగుదేశం పార్టీ ధ్యేయమని తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి బొల్లు శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని 13, 14వ వార్డులలో మంగళవారం టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంను ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఏ ఒక్క పార్టీలోనూ లేని విధంగా టీడీపీలో మాత్రమే కా ర్యకర్తలకు బీమా ఉందన్నారు. టీడీపీ సభ్యత్వంతో కార్యకర్తల్లో ధీమా నెలకొంద న్నారు. సభ్యత్వం వల్ల బీమాతో పాటు విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు మెం దుగా ఉంటాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ చెన్న వరం మహబూబ్ బాషా, వివిధ ప్రతిభావంతుల జిల్లా అధ్యక్షులు అప్పన్నగారి కుమార్, టీడీపీ పట్టణ అధ్యక్షులు బొమ్మా మోహన్ కృష్ణ, నాయకులు వెంకటరెడ్డి, పురుషోత్తం, చిరంజీవి, ఐటీడీపీ ప్రతినిధి శివఅభిరాం తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి పోటీలలో పులమతి విద్యార్థికి కాంస్య పతకం

**లేపాక్షి, మేజర్ న్యూస్ :** 68వ రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆంధ్ర ప్రదేశ్ వారు నిర్వహించిన వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పులమతికి చెందిన నవదీపక్ 10వ తరగతి, 102 ప్లస్ క్యాటగిరీ నందు కాంస్య పతకం సాధించినాడు. ఈ పోటీలను గుంటూరు జిల్లా తెనాలి నందు రెండవ తేదీన నుండి నాలుగో తేదీ వరకు రాష్ట్ర స్థాయి పోటీలు జరిగాయి.విద్యార్థి సాధించిన ప్రతిభకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బారావు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అభినందనలు తెలిపినట్లు పిడి రామాంజనేయులు తెలియజేశారు.



## మండల ప్రజలకు నాగుల చవితి శుభాకాంక్షలు తెలిపిన చైర్మన్



లేపాక్షి, మేజర్ న్యూస్ : నాగుల చవితి పండుగ దినాన్ని పురస్కరించుకొని హిందూపురం పట్టణంలోని గుడ్డం రంగనాథ స్వామి ఆలయంలో ఆలయ కమిటీ చైర్మన్ కుటుంబ సభ్యులు నాగుల విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి నియోజకవర్గం మరియు లేపాక్షి మండల ప్రజలకు అధికారులకు, ప్రజా ప్రతినిధులకు, అనధికారులకు, మహిళలకు అందరికీ నాగుల చవితి శుభాకాంక్షలు తెలియజేశారు.

## కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు దీపావళి కానుకల పంపిణీ



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : రాష్ట్ర పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సత్య సాయి జిల్లాకు పంపించిన దీపావళి కానుకలను (గిఫ్ట్ బాక్సులు) శ్రీ సత్యసాయి జిల్లా డిసిసి జిల్లా అధ్యక్షులు యం.హెచ్. ఇనాయతుల్లా చేతుల మీదుగా దీపావళి కానుకలు ( 5 గిఫ్ట్ బాక్స లను)కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు సోమవారం పంపిణీ చేయడం జరిగింది. హిందూపురం, పెనుగొండ, ధర్మవరం, పుట్టపర్తి, కదిరి నియోజకవర్గాలలో గల కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు ఈ దీపావళి కానుకలు పంపిణీ చేసినట్లు డిసిసి అధ్యక్షులు తెలిపారు. ఇందుకు ఇనాయతుల్లా రాష్ట్ర పిసిసి అధ్యక్షురాలు వై యస్ షర్మిలమ్మకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా విరాట్ కోహ్లీ జన్మదిన వేడుకలు



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం పట్టణ పరిధిలో చంటి ఆధ్వర్యంలో టీమిండియా మాజీ కెప్టెన్, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి 36వ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి ఒకరికొకరు స్వీట్లు పంచిపెట్టి వేడుకలు నిర్వహించారు. అదేవిధంగా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన అద్భుతమైన బ్యాటింగ్ శైలి, అద్భుతమైన ఆట తీరు, మరియు జట్టు నాయకత్వం ద్వారా భారత క్రికెట్ గర్వపడేలా చేసిన విరాట్ కోహ్లీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేద్దాం.. ప్రాణదాతలుగా మారుదాం

## – మానవతా రక్తదాన సంఘం పిలుపు



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం పట్టణం లోని బాలాజీ హాస్పిటల్ నందు, మిట్ట మీద పల్లి చెందిన హనుమక్క అను మహిళకు చేయి శస్త్ర చికిత్సకు బీ పాజిటివ్ రక్తం అవసరం ఉందని ఈ విషయం టిప్పు సుల్తాన్ మానవతా రక్తదాన సంఘం వ్యవస్థాపకులు ఉమర్ ఫారూఖ్ ఖాన్ దృష్టికి బాధితులు తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఆయన టిప్పు సుల్తాన్ రక్తదాన సంఘం అధ్యక్షులు షేక్ షబ్బీర్ రక్తదాతలను సంప్రదించి సహకారం అందించారు. టిప్పు సుల్తాన్ మానవతా రక్త దాన సంఘ సభ్యులు షకీల్. మొహమ్మద్ ఉస్మాన్ రక్త దానం చేశారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన వారిని పలువురు అభినందించారు. మానవతా రక్తదాన సంఘం ఆధ్వర్యంలో రక్తదానం చేద్దాం ప్రాణదాతలుగా మారుదాం అనే నినాదంతో ముందుకు సాగుతుందని సంఘం వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో హుసేన్, టిప్పు సుల్తాన్, రక్తదాన సంఘం నాయకులు షేక్ షబ్బీర్, నాజిమ్ హాజీ నాసీర్ తదితరులు పాల్గొన్నారు.

# 104 సిబ్బంది సమస్యలను వెంటనే పరిష్కరించాలి



**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** 104 సిబ్బంది సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి కి వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు వైద్యాధికారిణి డాక్టర్ జోష్నాకు మంగళవారం వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా సిబ్బంది, డ్రైవర్లకు మూడు నెలల నుండి వేతనాలు ఇవ్వలేదని దాంతో కుటుంబాలను పోషించటం కష్టతరమవుతుందని తెలిపారు. 104 సేవలను ప్రభుత్వమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రము ద్వారా కేవలము 50 వేలు రూపాయల ఖర్చు తో నిర్వహించి ప్రజా దనము వృధాకాకుండా చూడాలని 2020 తరువాత విధుల్లో చేరిన డ్రైవర్, డి.ఈ.ఓ కు జి.ఓ జీవో నెంబర్ 7 ద్వారా వేతనాలు ఇవ్వాలని అరబిందో యాజమాన్యం అక్రమంగా వసూలు చేసిన పి. యఫ్ తిరిగి చెల్లించాలని, 74 మంది సీనియర్ డ్రైవర్లకు స్లాబ్ అమలు చెయ్యాలని ,డి. యస్సి ద్వారా నియమితుల యిన సీనియర్ డ్రైవర్ లను కాంట్రాక్టు ఉద్యోగులుగా గుర్తించి, ఉద్యోగులకు ఇన్సూరెన్స్ చేయించాలని ఉద్యోగులకు యాజమాన్యం నుండి రావలసిన ఇతర బకాయిలు చెల్లించే విదంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, వారు కోరారు. ఈ కార్యక్రమం లో 104 ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు మోహన్ బాబు ,డ్రైవర్ నరేష్, డి.ఇ.ఓ లక్షిపతి ఆశ కార్యకర్తలు తదితరులు వినతిపత్రం ఇచ్చిన వారిలో ఉన్నారు.

# పత్తి పంట పొలాలు పరిశీలన



**పామిడి, మేజర్ న్యూస్ :** మండలంలోని గజరాంపల్లి గ్రామంలో రైతులు సాగు చేస్తున్న పత్తి పంట పొలాల లను గుత్తి ఏడీఏ వెంకటరాముడు, ఏఆర్ఎస్ శాస్త్రవేత్త డాక్టర్ లక్ష్మణ్ మంగళ వారం పరిశీలించారు. ఈ సందర్భంగా పత్తి పంట పొలాలలో గులాబీ రంగు పురుగు ఉధృతంగా ఉన్నట్లు గుర్తించారు. గులాబి పురుగు నివారణకు తగిన సల హాలు, సూచనలు తెలియజేశారు. వరుసకు వరుసకు 90 సెంటీమీటర్లు, మొక్కకు మొక్కకు 30 సెంటీమీటర్లు దూరం ఉండడం వల్ల గులాబీ పురుగులను నియం త్రించవచ్చునన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.7521లతో క్వింటా పత్తిని కొనుగోలు చేస్తు ందని ఏడీఏ వెంకటరాముడు తెలిపారు. ఈనెల 15వతేదీలోపు రైతులు ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని సూచించారు. అలాగే పాళ్యం, పాళ్యంతండా, కత్రిమల, అప్పాజిపేట గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం చేపట్టారు. వరి పైరుకు ఆశిం చే చీడపీడల నివారణ గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మం డల వ్యవసాయాధికారిణి లీనావసుంధర, ఏఈఓ శ్రీనివాసరావు, ప్రసాద్, వీహెచ్ఎ సాయిప్రసన్న, ఎంపీఈఓ రాధా, రామాంజనేయులు, రైతులు హనుమంతరెడ్డి, విశ్వనాథ్ రెడ్డి .రాముడు నాయక్, పరమేశ్వరప్ప, రామాంజనేయులు, నరసింహారెడ్డి పాల్గొన్నారు.

## పంచాయతీల అభివృద్ధిలో ఈఓఆర్డిల కీలక పాత్ర పోషించాలి : డిపిఓ



**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** సత్యసాయి జిల్లా వ్యాప్తంగా పంచా యతీలను అభివృద్ధి పరచడంలో ఈవోఆర్డీల పాత్ర కీలకమైందని శ్రీ సత్యసాయి జిల్లా పంచాయతీ అధికారి సమతా పేర్కొన్నారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశ మందిరంలో గ్రామపంచాయతీల అభివృద్ధిపై జిల్లాస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి డిపిఓ సమత, డిఎల్పిఓలు, శివకుమారి , అంజనప్ప శివ నారాయణ పాల్గొన్నారు. కార్యక్రమానికి జిల్లా పరిధిలోని 32 మండలాల ఈవోఆర్డీలు ,డి ఎల్ పి ఓ లు ,మండల కోఆర్డినేటర్లు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల నుగుణంగా గ్రామ పంచాయతీల అభివృద్ధి కీలకమైందని గ్రామాల్లో పరిశుభ్రత పై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా ఇంటి గుత్తలు, నూతన గృహముల నిర్మాణాల అనుమతులు తదితర విషయాలపై ఈ ఓ ఆర్డీ లు క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణయాలు తీసుకోవాలన్నారు. పంచాయ తీల రికార్డులు తనిఖీలు చేసి పి .ఆర్ యాప్ లో హౌస్ టాక్స్ కలెక్షన్ తదితర అంశాలను అప్లోడ్ చేయాలన్నారు. ప్రతి నెల హౌస్ టాక్స్ లు ఎంత వసూలు చేస్తున్నారనే విషయాన్ని ఎప్పటికప్పుడు తెలపాల న్నారు. హౌస్ టాక్స్ లు వసూలు కానీ ప్రదేశాల్లో ఈ ఓఆర్డీలు పంచా యతీ సిబ్బంది వెళ్లి వసూలు చేయాలన్నారు. అనంతరం పంచాయతీ నిధులు వినియోగం, అభివృద్ధి పనుల పైన అధికారులతో విడివిడిగా సమావేశాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్య సాయి జిల్లా వ్యాప్తంగా ఉన్న ఈఓ ఆర్డీ లు, జిల్లా పంచాయతీ సీనియర్ అసిస్టెంట్ చాషావలి, జూనియర్ అసిస్టెంట్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన కొండూరు విద్యార్థులు



**లేపాక్షి, మేజర్ న్యూస్ :** సాఫ్ట్ బాల్ విభాగంలో అనంతపురంలోని ఆర్డిటి స్టేడియంలో జరిగిన జిల్లాస్థాయి ఎస్జిఎఫ్ అండర్ 17సాఫ్ట్ బాల్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కొండూరు విద్యార్థి దుర్గాప్రసాద్, అండర్ 14 బాలికల విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన లలిత, అండర్ 14 విభాగంలో మొదటి స్టాండ్ బైగా పరమేష్, రాష్ట్రస్థాయి సాఫ్ట్ పాల్ పోటీలకు ఎంపికయ్యారు. బేస్ బాల్ విభాగంలోఅండర్ 17 బెస్ట్ బాల్ లో నౌషద్, అండర్ 14 విభాగంలో లోహిత్, ప్రభాకర్ ఎంపికయ్యారు. నెట్ బాల్ విభాగంలో నెట్ బాల్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 9వ తరగతి విద్యార్థి నాని, 8వ తరగతి విద్యార్థిని నవ్య రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయులు బి. శివకుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు అశో క్, వ్యాయామ ఉపాధ్యాయులు బి.శివకుమార్, పాఠశాల కమిటీ చైర్మ న్ నాగరాజు ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలియజేశారు.

# హోం మంత్రి అనిత రాకతో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ఇంటి వద్ద సందడి

- భారీ గజమాలతో హోం మంత్రి అనితకు స్వాగతం పలికిన ఎమ్మెల్యే దగ్గుపాటి
- వందలాదిగా తరలివచ్చిన టిడిపి నాయకులు, కార్యకర్తలు
- అర్బన్ ఎమ్మెల్యే ఇంటి వద్ద విందులో పాల్గొన్న హోం మంత్రి అనిత





**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ హోం మంత్రి వంగలపూడి అనిత అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ఇంటి వద్దకు రావడంతో అక్కడ సందడి వాతావరణం నెలకొంది. పిటిసి మైదానంలో డిఎస్పీల పాసింగ్ ఔట్ పరేడ్ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం హోం మంత్రి నేరుగా ఎమ్మెల్యే దగ్గుపాటి ఇంటికి వచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి భారీ గజమాలతో హోంమంత్రి కి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, శింగనమల ఎమ్మెల్యే శ్రావణి, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి లతో పాటు ఇతర పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. వందలాదిగా అక్కడికి కార్యకర్తలు రావడంతో సందడి వాతావరణం నెలకొంది. ఎమ్మెల్యే దగ్గుపాటి కుటుంబ సభ్యులు ఆమెకి స్వాగతం పలికి విందుకు ఆహ్వానించారు. టిడిపి నాయకులందరినీ హోం మంత్రి ఆత్మీయంగా పలకరించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి సతీమణితో పాటు ఇతర కుటుంబ సభ్యులు హోంమంత్రికి పసుపు కుంకుమ చీర అందించారు. తనపై ఇంతటి ప్రేమాభిమానాలు చూపిస్తున్న అనంతపురం అర్బన్ నియోజకవర్గ కార్యకర్తలు నాయకులను ఎప్పటికీ మరువలేనని హోం మంత్రి అనిత అన్నారు. ఆ తర్వాత ఆమె విజయవాడకు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## సత్యసాయి జిల్లా కలెక్టర్‌ను కలిసిన ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు

తనకల్లు, మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ చేతన్ మంగళవారం ఎస్సీ,ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు చెరుకూరు గంగులయ్య మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం రెండోసారి ఎన్నికైన ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులకు రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఎస్సీ ఎస్టీల పలు సమస్యలు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు చెరుకూరి గంగులయ్య, ఆరుద్ర శ్రీనివాస్, న్యాయవాది వీరనారాయణ, శ్రీనివాసులు నాయక్, దేవరకొండ ఉమా శంకర్, కృష్ణమూర్తి, రామాం జనప్ప తదితరులు పాల్గొన్నారు .

## ఇద్దరికి జైలు శిక్ష.. జరిమానా

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అనంతపురం %శ్రీశ్రీ% టౌన్ పోలీస్ స్టేషన్ క్రైం నంబర్ 282/2010 25(1-బీ ఆర్మ్స్ యాక్ట్ సీ సీ నెంబర్ 868/2017 కేసులో ఇద్దరు ముద్దాయిలకు ఒకటిన్నర సంవత్సరం జైలు శిక్ష మరియు ఐదు వేల రూపాయలు జరిమానా విధించిన ఏ జే సీ ఏం ఏ డీ ఎం కోర్టు అనంతపురం జడ్జ్ అనంతపురం టు టౌన్ పిఎస్ నందు పనిచేస్తున్న అప్పటి . శ్రీనివాసులు ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సుమోటో కేసు కింద కేసు నమోదు చేసినారు A1 వడ్డే పెద్దన్న ఏ రాము సన్ ఆఫ్ శ్రీరాములు సిండికేట్ నగర్, అనంతపురం, A2) పత్తిపాటి గంగన్న, సన్ ఆఫ్ లెట్ గోవిందప్ప, పిల్లలపల్లి గ్రామము, బ్రహ్మసముద్రం మండలం, కళ్యాణదుర్గం తాలూకా, అరెస్ట్ చేసి వారి వద్ద 1 నుండి DBBL తుపాకి ,A2 నుండి SBBL తుపాకి , 06 live cartridges స్వాదినం చేసుకొన్నారు. ఈ దినం 05.11.2024 గౌరవ కోర్టు వారు జడ్జిమెంట్ ను ఇచ్చినారు IAJCM. ADM Court మేజిస్ట్రేట్ అయిన ప్రతిభ, ఏ పీ పీ సుచిత్ర సాక్షులను విచారించిన అనంతరం ముద్దాయిలపైన నేరము రుజువైనది. ఈ కేస్ లో శిక్ష పడేటట్లు చేసిన ఏ పి పి సుచిత్ర, అప్పటి ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు ని కోర్టు కానిస్టేబుల్ 2247 సాలప్ప మరియు 1636 కుమార్ లను జిల్లా యస్.పి. పి.జగదీష్ అభినందించడమైనది.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో... మధ్యాహ్న భోజన పథకం పునరుద్ధరించాలి

### అఖిల భారత విద్యార్థి సమాఖ్య డిమాండ్

ఉరవకొండ, మేజర్ న్యూస్ : రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని పునరుద్ధరించి, ఎన్నికల్లో విద్యార్థులకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి ఆంజనేయులు, జిల్లా సహాయ కార్యదర్శి వెంకట నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు మంజునాథ్, ఉరవకొండ నియోజకవర్గం అధ్యక్ష కార్యదర్శులు హరుణ్ రషీద్, చందు డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజనం పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. సంబంధిత వినతి పత్రాన్ని తహసిల్దార్ ఎస్ మహబూబ్ భాషా కు అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నాయకులు మాట్లాడుతూ గత తెదేపా ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్నం భోజనాన్ని అమలు చేసినట్లు గుర్తు చేశారు. 2019లో అధికారంలోకి వచ్చిన మూడు నెలలకే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మధ్యాహ్న భోజన పథకాన్ని ఇంటర్ విద్యార్థులకు దూరం చేసినట్లు విమర్శించారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో తాము అధికారంలోకి వస్తే ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని తిరిగి పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారని, తక్షణమే పథకాన్ని అమలు చేసి తమ హామీ నిలబెట్టుకోవాలని విద్యార్థి నాయకులు కోరారు. గ్రామీణ విద్యార్థులు మధ్యాహ్న భోజనం అందుబాటులో లేక తమ చదువులు మానేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదివే విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం పునరుద్ధరించాలని లేదంటే అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త ఆందోళనకు సమాయత్తం అవుతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు రాజు, రాజేష్, లెనిన్, కరుణాకర్, సాదిక్, రాజేష్, మనోజ్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

